SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ప్రతి వారికీ మంచిది
వికీ
బార్లీ బిస్కత్తులు
ఎలీ బిస్కట్ కంపెనీ, లిమిటెడ్, కలకత్తా 4

# ఆంధ్రపత్రిక

3022232

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 261

కొత్త నమూనాలలో
అందమైన పరదాలు, తివాసీలు
స్టాండర్డు సర్ఫ్ కంపెనీ
వర్క్ షాపు : విజయవాడ-1

విజయవాడ, శనివారం 25-12-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 8 పైసలు

# ఉత్తరసరిహద్దున చైనాప్రమాదాన్నె దుర్కోడ నిశ్చయత్ కృతనిశ్చయం

## ప్రధాని ప్రకటన: అసలే అస్థిరంగా ఉన్న శాంతికి పెకింగ్ కవ్వింపు చర్యలు

## దోహదకారికాదని శాస్త్రి హెచ్చరిక

### "తగాదాలు తేల్చుకొని పొరుగు రాజ్యాలు స్నేహంగ బ్రతికినప్పుడే ప్రపంచానికి మనుగడ"

శాంతినికేతన్, డిసెంబర్ 24:

"ఉత్తర సరిహద్దులలో రానున్న 'ముప్పు' ఎట్లు మనం జాగ్రత్తగానే వున్నాము అదే కనుక సంభవిస్తే ఆ సవాలును కృతనిశ్చయంతోను, స్థైర్య స్థైర్యాలతోను మనం ఎదుర్కొంటాము" అని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ప్రకటించారు.

విశ్వభారతి స్నాతకోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ప్రధాని పై ప్రకటన చేశారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "మన ఉపఖండంలో ఇప్పుడు అనిశ్చిత శాంతి నెలకొని ఉన్నది. ఈ స్థితి మెలుగుపడే అవకాశాలను కూడా మన ఉత్తర సరిహద్దుల్లోగల శక్తి శాలియైన పొరుగు రాజ్యం తన గర్జనలద్వారా పాడు చేస్తున్నది."

"పదే పదే ఈ రాజ్యం మనలను రెచ్చగొట్టడం, మన భూభాగంలోనికి చొరబడటం, మన స్థానికులను చంపివేయడ ముప్పుకు ఆక్రమణాలను చేస్తున్నది".

ప్రపంచ మనుగడకు, మనిషికి మనిషికి మధ్యగల వైరం అంతమవ్వాలి" మానవుడు తన పొరుగువానితో సుహృద్భావ సామరస్యాతో బతకడం అలవర్చుకోవాలి" అని ప్రధాని పేర్కొన్నారు.

"అభిప్రాయభేదాలు దేశాలకు దేశాలకు మధ్యగాని, వ్యక్తులకు వ్యక్తులకు మధ్యగాని ఉంటాయి. ఉండొచ్చునుగాని, వాటిని శాంతి యుతంగా ఇచ్చిపుచ్చుకునే" మార్గంలో పరిష్కరించుకోకూడదనే నిర్ధాంతంలేదుకదా? అని శ్రీ శాస్త్రి ప్రశ్నించారు.

భారతదేశం ఎల్లప్పుడూ అందరితోను స్నేహంగా సత్సంబంధయుక్తమైన బంధనాలనే నెలకొల్పుకోవాలని చూస్తున్నది. ముఖ్యంగా మన ఇరుగుపొరుగు రాజ్యాలతో స్నేహముమ మనం ఆకాంక్షిస్తున్నాము. వాస్తవానికి చాలా మంది పొరుగు దేశాలతో మన సంబంధాలు పటిష్టంగా ఉన్నాయి" అని శ్రీ శాస్త్రి అన్నారు.

తమ ఇటీవలి బర్మా పర్యటనను ప్రధాని ఈ సందర్భంలో ప్రస్తావించారు.

బర్మాలో—జనరల్ నెవిన్‌తో తాము జరిపిన చర్చలు చాలా ఉపయుక్తంగా ఉండటమేగాక సుహృద్భావ వాతావరణంలో జరిగాయని ఆయన వివరించారు.

"నేను రానున్న కొంచెం రోజుల్లోనే తాష్కెంట్ వెళ్తున్నాను. మనం ఎంత గట్టిగా శ్రద్ధగా కృషిచేస్తున్నప్పటికీ ఇంతవరకు దురదృష్టవశాత్తు పాకిస్తాన్‌తో బాగాలేని మన సంబంధాలు తాష్కెంట్‌లోని చర్చలద్వారా మెరుగుపడుతాయని ఆశాభావంతోనే నేను వెళ్తున్నాను".

పట్టభద్రత పొందిన విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని ఇలా అన్నారు: "మీ విద్యాభ్యాసం పూర్తిచేసుకున్నారు కనుక, మీరిక నిజమైన ప్రాంగణంలో అడుగెడుతున్నారు.

మీరు క్లిష్టతను ఎదుర్కొంటున్న దేశంలో అడుగుపెడుతున్నారు. నీరు అడుగెడుతున్నదేశం శాంతికి నుడిపడి ఉన్నది. కాని ఆత్మ ప్రశస్త్యాను కాపాడుకునే నిమిత్తం

(మిగతా 6 వ పేజీలో)




## తాష్కెంట్ సమావేశం

### నిర్ణీత కార్యక్రమానుసారం జరుగుతుందని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: తాష్కెంట్ సమావేశం ఏర్పాటుకు ఎట్టి చిక్కులూ ఉత్పన్నం కాలేదని అనుకున్న ప్రకారం సమావేశం జరగగలదనీ, ప్రధాని శాస్త్రి నేడిక్కడ అన్నారు

జనవరి మూడవతేదీన తాష్కెంట్ వెళదామనుకుంటున్నామని ఆయనచెప్పారు. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో ఆయన అనువరించి, అయూబ్‌కు అమరు మధ్య మొదలు సమావేశం జనవరి 4, 5 తారీఖుల్లో జరగవచ్చునని ఆయన అన్నారు.

శాంతినికేతన్‌లోని విశ్వభారతి స్నాతకోత్సవం సందర్భంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆయన పై విషయాలు

(మిగతా 3వ పేజీలో)

## తాష్కెంట్ సమావేశం ఏర్పాట్లు:

## ప్రధాని కోసిగిన్‌తో స్వరణ్ సింగ్ చర్చలు

మాస్కో, డిసెంబర్ 24: భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, సోవియట్ ప్రధానమంత్రి శ్రీకోసిగిన్‌యిచ్చిన తాష్కెంట్ సమావేశం గురించి, ఉభయదేశాలకు ఆసక్తిగల ఇతర అంతర్జాతీయ వ్యవహారాలను గురించి చర్చించారు.

శాస్త్రి, అయూబ్ చర్చలకు సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ తటస్థ లభ్యకుడుగా వ్యవహరించగలరని భావించడం జరుగుతున్నది.

అంతకు ముందు ఆయన సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో చర్చలు జరిపారు. శ్రీ కోసిగిన్‌తో శ్రీ స్వరణ్‌సింగ్ జరిపిన చర్చలలో కూడా గ్రోమికో పాల్గొన్నారు.

జనవరి 4న తాష్కెంట్‌లో జరగనున్న శాస్త్రి, అయూబ్ సమావేశం ఏర్పాట్లను గురించి శ్రీ స్వరణ్‌సింగ్ చర్చించారు.

బర్మా పర్యటన మధ్యలో నిలిపివేసుకొని శ్రీ స్వరణ్‌సింగ్ ఇక్కడికి రావటంలో తాష్కెంట్ సమావేశం విషయంలో ఏదో చిక్కులేర్పడి ఉండవచ్చునే పూహాగానాలు చెలరేగాయి. కాని ఆ వార్త లేమీ ధ్రువపడ లేదు.

నేడు మధ్యాహ్నంలో భారత రాయబార కార్యాలయంలో సోవియట్ ఉపప్రధాని డిమిట్రి పాలియాన్‌స్కీ, శ్రీ గ్రోమికోలకు శ్రీ స్వరణ్‌సింగ్ విందు చేశారు.

శాస్త్రి అయూబ్ సమావేశానికి కాల పరిమితి నిర్ణయం కాలేదనీ, 4 రోజుల నుంచి 10 రోజులవరకు ఎంతకాలం పట్టినా జరగవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోవియట్ ప్రధాని కోసిగిన్ పాల్గొంటారని భావించటం జరుగుతున్నది. ఈ చర్చలో రష్యా ప్రతిపాదనలను సూచించే విషయం ఇంతవరకు స్పష్టపడలేదు.

## భారత తీర జిల్లాల్లో పాక్ జాలరుల ప్రవేశం

### 3 పడవలు, 8 మంది పాకిస్తానీల నిర్బంధం

రాజకోట్, డిసెంబర్ 24: కచ్ జిల్లాలోని నారాయణసరోవర్ సమీపంలో సవాల్ పీర్‌పద్ద భారత తీరజలాలలోకి అక్రమంగా ప్రవేశించిన పాక్ జాలరులను వెంటనే మూడు పడవలను, అందులోని 8 మందిని మన గస్తీ నౌక "వైవి" నిర్బంధించింది.

## ప్రపంచమంతటా క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

లండన్, డిసెంబర్ 24: వియత్నాం యుద్ధరంగాలలోని కంటకాల నుంచి మెక్సికో నగరం కాథెడ్రల్ వరకు, జపాన్ నుంచి జెరూసలేమ్ వరకూ ప్రపంచం అంతటా క్రైస్తవులు నేడు క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు.

జాన్సన్, ఇజ్రేలు దేశాలు తమ ఆజన్మ వైరాన్ని తాత్కాలికంగా విడనాడి 8 వేల మంది క్రైస్తవ యాత్రికులను సరిహద్దుదాటి బెత్లెహామ్‌కు వెళ్ళటానికి అనుమతించారు. క్రీస్తు ప్రభువు జన్మస్థలంలో నేటి అర్ధరాత్రి ప్రార్థనలు జరుగుతాయి.

వియత్నాంలో పోరాటాన్ని ఉభయపక్షాల వారు విరమించినట్లు సైగాన్ నుంచి అందిన తాజావార్తలు పేర్కొంటున్నాయి.

బ్రిటన్‌లో ప్రతి సంవత్సరం వలెనే ఈ యేడు కూడా సిగమంను ఆపరించినంటున్న క్రిస్మస్ నాడు మార్యభగవానుడు దర్శనం ఈయటంలేదు.

పారిస్‌లో క్రిస్మస్ సందర్భంగా 36 గంటలపాటు నిర్విరామంగా "ఇండస్ట్రియల్" అనే జేమ్స్ బాండ్ (007 రూపవాలి) చలన చిత్రాన్ని ప్రదర్శిస్తారు.

1961 అల్జీర్స్ తిరుగుబాటులో పాల్గొన్న ఫ్రెంచివారులలోనూ 168మంది స్వేచ్ఛలను క్రిస్మస్ సందర్భంగా విడుదల చేశారు.

కమ్యూనిస్టు దేశాలలో స్వేచ్ఛగా క్రిస్మస్ వేడుకలు జరుగుతున్నాయి.

"ప్రపంచంలోని సుహృద్భావం మన ప్రజల దృష్టికి తెచ్చే నిమిత్తం" ఆంటర్టిస్ నగరంలో ఎడుగురు స్కౌట్ యువకులు మూడు రోజుల నిరాహారదీక్షను ప్రారంభించారు.

## విజయవాడలో 50లక్షలగ్యాలన్ల మంచినీరు తోడే యంత్రం

### డాక్టర్ జకీర్ హుసేన్ చే ప్రారంభోత్సవం: ఉపరాష్ట్రపతి 2రోజుల పర్యటన సమాప్తి

విజయవాడ, డిసెంబరు 24—విజయవాడలో ఉపరాష్ట్రపతి రెండురోజుల కార్యక్రమం ఈ రాత్రి 8—15 గంటలతో సమాప్తమయింది. ఈ రెండవ రోజు ఆయన 2.30 గంటలకు గవర్నర్ హెలికాప్టరులో ఆయన మద్రాసు వెళ్లారు.

ఈ మధ్యాహ్నం 3—30 గంటలకు మానవ జీవితానికి అత్యంత ఆవశ్యకమైన మంచి నీరు పంపుటకు యంత్రానికి ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవంచేసి రాత్రి 6.30 గంటలకు రైల్వే అండర్‌పాస్‌టన్నెలుతో మానవ జీవిత సమస్యలైన రహదారులగుమాలాని అరికట్టే పథకానికి శంకుస్థాపన తలపెట్టారు. ఈ సందర్భంలో పారిశ్రామికవాడలో వివిధ పరిశ్రమల శాఖల కార్యాలయాలు ఏర్పరుచుకొని 'పిక్స్' లాబరేటరీలో తొలిటి పిండి ఆరగించారు. పారిశ్రామికవాడలో కార్మికులు ఉద్యోగ సిబ్బంది బాలురు తీర్చి నిలువుటి ఉపరాష్ట్రపతికి పలికి సమర్పించారు.

పిక్స్ లాబరేటరీలో శ్రీ ఎ. ఎస్. రాజు స్వాగతం పలికి వివిధ ప్రయోగశాలలను చూపించారు. ఈ సందర్భంలో జరిగిన సభ సంగీత మాతరం గీతాలాపనలో ప్రారంభమయింది. అనంతరం ఉద్యోగులు ఉపరాష్ట్రపతికి పుష్పగుచ్ఛాలు చేశారు. శ్రీ ఎ. ఎస్. రాజు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు.

ఉపరాష్ట్రపతి తమ నివాసంలో పుష్కిడ గడుగుబ్బ పూసి తమకెంలో పద్మం ఎదు కాలా ఉద్యం భవిష్యత్తు కలిగినట్లు పద్మిస్తున్నట్లుగా. అయితే తమ శాస్త్ర పరిజ్ఞానం లేకపోయినప్పటికీ శాస్త్ర పరిశ్రమతో ఏ కొద్ది బరిగినా తమకు సద్భుతంగా, అయితే ఈనాడు పరిశ్రమ అభివృద్ధి జరగాలంటే శాస్త్ర పరిజ్ఞానం అభివృద్ధి కావాలనే తమ ధృఢ విశ్వాసాన్ని ప్రకటించారు. శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందకపోతే పారిశ్రామిక రంగంలోనుండి నిష్క్రమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

రోజుకు 50 లక్షల గాలన్ల మంచినీరు పంపుచేసే "డాక్టర్ కె.ఎల్. రావు స్కీము"కు ప్రారంభోత్సవం చేస్తూ ఉపరాష్ట్రపతి పరిశుభ్రమైన పేరు త్రాగకపోతే పరిశుభ్రమైన భావాలు పరిశుభ్రమైన అలవాట్లు ఉండవు అన్నారు. నీటితో జనించే వ్యాధులతో లక్షలాది ప్రజలు ప్రతి సంవత్సరం చనిపోతున్నారు. జనభా ఉత్పత్తి పథకం నిరోధించవ

(మిగతా 3 వ పేజీలో)

## వచ్చేఏడు ప్రణాళిక పెట్టుబడి 2050 కోట్లు

### వచ్చే నెలాఖరు లోగా ఖరారు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 24- నాలుగవ ప్రణాళికా కాలంలోని తొలిసంవత్సరమైన 1966 67 సంవత్సరానికిగాను పెట్టుబడి కేటాయింపు 2050 కోట్ల దాకా వుండగలదని తాజా సూచనలవల్ల తెలిస్తోంది.

ఇందులో కేంద్రరంగానికి 1150 కోట్ల రూపాయలదాకా కేటాయింపు వుండొచ్చును. ఇందులోనే కేంద్రపాలిత ప్రాంతాలకు అవసరమైన 80 లేక 85 కోట్లు కూడా కలిసి వుంటుంది.

రాష్ట్రరంగానికిగాను సూచింపబడిన 900 కోట్ల రూపాయలలోను, 500 కోట్ల రూపాయలదాకా కేంద్ర సహాయం వుండగలదు.

పోతే రాష్ట్రాలు యిందులో 250 కోట్ల మేరకు మాత్రమే పెట్టుబడి పెట్టగలుగుతాయి. మిగతాది అ యా రాష్ట్రాలలో ఆ సంవత్సరంలో యితరత్రా 120 కోట్లదాకా సంపాదించ వీలు వుంటుంది.

ఐతే యింకా మరో 30 కోట్లదాకా లోపాన్ని కేంద్రం అదనంగా పోసే పద్దులలో రాష్ట్రాలకుగాను వచ్చేబాటాద్వారా భర్తీచేయబడుతుంది. ప్రణాళికాసంఘం యింతవరకు, 12 రాష్ట్రాలతో వాటి వాటి వార్షిక ప్రణాళికల విషయమైన చర్చించింది. ఇంకా కొన్ని రాష్ట్రాల వార్షిక ప్రణాళికలు తుదిమెరుగులు చేయవలసివుంది.

మహారాష్ట్ర, మద్రాసులకు ఆ వరవలో

(మిగతా 3 వ పేజీలో)

## యూనివర్సిటీ చట్టంపై కేంద్రంతో చర్చలు

### త రలో కేంద్ర విద్యాశాఖ అదనపు కార్యదర్శి హైదరాబాద్ రాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 విశ్వవిద్యాలయ చట్టం విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కేంద్ర విద్యాశాఖ ప్రతినిధులు, యూనివర్సిటీ గ్రాంట్సు సంఘం ప్రతినిధులు త్వరలో చర్చించగలరని అ కాంట్ వర్గాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి యూనివర్సిటీ గ్రాంట్సు సంఘం అధ్యక్షుడు డా.సి. ఎల్ కొఠారీని, కేంద్ర విద్యాశాఖ ప్రతినిధిని ఈ నెల 28 వ తేదీన హైదరాబాద్ రావలసిందిగా ఆహ్వానించినట్లు తెలుస్తున్నది

ముఖ్యమంత్రి సమావేశం పురస్కరించుకొని కేంద్ర విద్యాశాఖ అదనపు కార్యదర్శి శ్రీ చందా రామణి ఈ చర్చలో పాల్గొనవలసిందిగా కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నియమించినట్లు కూడా తెలుస్తున్నది

## పాఠకులకు మనవి

కొంతకాలంగా భారతదేశంలోని వార్తాపత్రికలు అతి క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. వార్తాపత్రికలకు కావలసినంత న్యూస్‌ప్రింట్ దొరకకపోవటమే ఈ పరిస్థితికి ముఖ్య కారణం. ఇటీవల పాకిస్తాన్ జరిపిన దురాక్రమణ ఈ క్లిష్టమయిన పరిస్థితిని మరింత తీవ్రం చేసింది.

అందువేతనే 'ఇండియన్ ఎండ్ ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సొసైటీ' కార్యవర్గం న్యూస్‌ప్రింటు వాడకంలో కొన్ని నూర్పులు తీసుకురావాలని నిశ్చయించింది. పేజీల సంఖ్య తగ్గించటంగాని, ముద్రించే ప్రతులసంఖ్య తగ్గించటంగాని, లేదా రెండూ తగ్గించడంగాని అవసరమే మానని కార్యవర్గం సూచించింది.

అయినప్పటికీ, న్యూస్ ప్రింట్ మాత్రమేకాక 'వైట్ ప్రింటింగ్' కాగితంకూడా వాడితేగాని పత్రికల ప్రచురణ సాగటం దుస్తరం. వైట్ ప్రింటింగ్ కాగితంవల్ల న్యూస్ ప్రింట్ వెలకన్న సుమారు రెట్టు రెట్టు ఎక్కువవుతుంది. కాబట్టి ధరలు ఎక్కువ చేయటం అత్యవసరం.

### 1966 జనవరి 1 వ తేదీనుంచి మా పత్రికల ధరలు ఈ క్రింది విధంగా ఉంటాయి

| | |
|---|---|
| ఆంధ్రపత్రిక దిన పత్రిక | 10 పైసలు |
| ఆంధ్రపత్రిక ఆదివారం సంచిక | 15 పైసలు |
| ఆంధ్ర సచిత్ర వారపత్రిక | 35 పైసలు |

చందా రేట్లు ఈ క్రింది విధంగా ఉంటాయి. ప్రస్తుత చందాదార్ల మిత్రులు 1—1—1966 నుంచి కొత్త రేట్లు తదనుగుణంగా వసూలుచేయబడతాయి.

ఆంధ్ర పత్రిక దినపత్రిక

| | | పోస్టు ద్వారా రూ. పై. |
|---|---|---|
| ఒక సంవత్సరం | ... | 46—00 |
| ఆరు మాసాలు | ... | 23—00 |
| మూడు మాసాలు | ... | 11—50 |
| ఒక మాసం | ... | 3—85 |

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

| | | |
|---|---|---|
| ఒక సంవత్సరం | ... | 19—25 |
| ఆరు మాసాలు | ... | 9—62 |
| మూడు మాసాలు | ... | 4—80 |

ఎప్పటివలె ఆంధ్రపత్రిక. ఆంధ్ర సచిత్ర వారపత్రిక అభిమానులు మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.

మేనేజర్,
ఆంధ్రపత్రిక.

అమితానందాన్నిచ్చే క్రిస్మస్...
నవోత్సాహాన్నిచ్చే నూతన సంవత్సరం!




పనామాను బహూకరించండి.
ఉల్లాసకరమైన, ఉత్సాహకరమైన
హాయినిగలిపే పనామా
కాల్చి ఆనందించతగినదేగాక
బహూకరించతగినది కూడా.




బహూకరించుటకు
200 సిగరెట్లుండే కార్టన్లలో
దొరుకును.
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
బొంబాయి-68
భారతదేశమందు ఇట్టి పరిశ్రమలో [illegible]
GT, (Sp.), 25 TL Greens' Advtg.

పేలు అమ్మబడును

'జులీ ట్రూ' ఫిడో పేలు రేయి. టేబుల్ ఫ్యాన్లు, సైకిళ్లు, టైప్‌రైటర్లు (సూపర్ రైటర్) యాప్లికేటర్లు, సిలాయి మెషీన్లు, గ్రామఫోన్లు, దంతం కొయ్యబొమ్మలు, ఫిడేలు, బ్యాటరీకరెంటులేని రేడియోలు, టార్చిలైట్ ఏగైరాలు ఈ ఆదివారము (26 12 65) శ్రీ వేంకటేశ్వర టైలర్ కంపెనీ (లాలాగూడ ఆఫీసు ఎదుట, గాంధీనగరము, నిజాం రోడ్—3) లో వేలము వేయబడును.




కావలెను

గ్రేడ్ II కాపరు మెకానిక్, పైప్‌ఫిట్టర్ కనీసం మెట్రిక్ గల P.E.T. అభ్యర్థులు. మస్తాన్ టి.టి, గ్రే పి.టి.సి. పైప్‌ఫిట్టర్, లిఫ్టుమెన్ మరియు లిఫ్టుమెన్ కావలెను. వారికి సంప్రదించగలరు.

EDUCATIONAL

'Account Test for: E ecutive Officers: Subordinate officers parts: I, II. P. W. D. Deputy Inspectors & Headmasters te ts. Zilla Parishad Employees Account Test. Postal Tuition Offered. Prospectus Free. Apply Account Test Institute, Egmore, Madras - 8.

ప్రకటన

ఇందుమూలముగా అందరికి తెలియజేయడమేమనగా పుట్టపర్తి సూరారెడ్డి కుమారుడు పుట్టపర్తి వెంకటరామిరెడ్డి రామకుప్పం గ్రామంలో పండే కాలా రామయ్య 500 రూపాయలకు 1949లో పంటమార్కు పద్ధతి భాగ్యము పెట్టినారు. ఇందులో పుట్టపర్తి కె. సిద్ధప్ప, సి.ఎం. రామకుప్పం. 1944లో కె. సిద్ధప్ప, వి.ఎం. మునుస్వామి, పి.ము. కొట్టుకు సాక్ష్యం నిమిత్తం చాళలేయుటకు (ప్రూవ్ రిటు) వ్రాసియిచ్చి పత్రం రాసుకొనిపోయినాడు. 1958లో బాబు వ్రాసి పత్రాలలో చేవ్రాలు తీసుకొనిపోయి పత్రం వాడుతీసుకొని ఎత్తివేయ పెట్టుకొనినాడు. 1964, 65 సం. లలో ఫలసాయములకు సైకం చెల్లించెనని డాక్టరు సిద్ధప్పద్వారా తెలియపర్చి ఫలసాయం కొట్టుకొనిపోయినాడు. సదరు మూడ్నెల్లలో కొన్ని చింతమాన్లు నరుకుట కత్తిరించినాడు. రామయ్యమరిపోయినాడు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 63 సంవత్సరములకు బాకీపూర్తి గాతీరిపోయినదని తాను పంట కొట్టుకొనివచ్చితిని, డా. సిద్ధప్పతో కె. సిద్ధప్ప వాగినట్లు తెల్పినది. ఈ మాసులలోని చింత ఫలసాయం మా వద్దిష్యోగ్యం. తీరు పర్చు మాకుతప్ప ఇతర్లు, ఎవరికిన్ని చెందదు. మాసుల్లు నష్టము, రెండు ఫలసాయముల ఫల నష్టమునకు కె. సిద్ధప్పకుబాధ్యులగ ఉంటున్నాడు. ఈ మాసులలోని ఫలసాయం మీద తప్ప ఇతర్లు వద్దనుండి ఎవరున్ను కొనకూడదు. అట్లు కొనినంతట సివిల్ క్రిమినల్ చర్యకు బాధ్యులగుచున్నారు.

భోజనాల వెంకటప్పశెట్టి,
పుంగనూరు, చిత్తూరుజిల్లా, తేది 22.12.65.

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు. No. E/Rect/Elect/1-65

ఈక్రింద తెలిపిన ఆగ్నేయరైల్వే కుర్దారోడ్ డివిజన్‌నందలి ఎలక్ట్రికల్ డిపార్టుమెంటులోగల తాత్కాలికమైన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు నిండింపబడుటకు అవకాశము కలదు. దరఖాస్తులను రైల్వే సర్వీస్ కమిషన్‌వారు విడుదల చేసిన ఫారములలో పంపవలెను. ఈ ఫారములు ముఖ్యమైన అన్ని రైల్వే స్టేషనులందు లభ్యమగును—(షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులు 0—50 పైసలు) పంపించవలసియున్నవి. ఇంగ్లీషులో భర్తీ చేసిన దరఖాస్తులలో అభ్యర్థుల వయస్సు, విద్యార్హతలు, అనుభవము, కులము (షెడ్యూల్డు కులములు మరియు తెగల అభ్యర్థులకు మాత్రము) (కీడులు వగైరాలకు సంబంధించిన సర్టిఫికేట్లు లేచెస్టెడ్ కాపీలు జతపరిచి జి.జి. లోగల ఆఫీసర్ (ఎలక్ట్రికల్), ఆగ్నేయరైల్వే, కుర్దారోడ్, పి. ఒ. జాట్ని, పూరీజిల్లా వారికి 10—1—1966 తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు పంపుకొనవలెను. దరఖాస్తు పైభాగాన "ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు నందలి..... ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాయవలెను.

వైద్య వయోపరిమితి సడలింపులు (ఏ) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు 5 యేండ్లవరకున్ను (బి) ప్రస్తుతము పనిచేయుచున్న క్లాస్ iv రైల్వే ఉద్యోగులకు (కాజువల్ లేబర్ మినహా) అవసరమైన కనీస అర్హతలు ఉన్నచో 10 యేండ్లవరకు 30 సంవత్సరముల వరుసు దాటకుండునంతవరకున్ను (సి) నిర్బంధింపబడిన కనీస అర్హతలు పూర్తిచేసిన రైల్వే ఉద్యోగులకు తాత్కాలికమైన లేక శాశ్వతమైన ఉద్యోగులందరికి 3 యేండ్లవరకున్ను (డి) సరిక్రొత్తగా నియమింపబడిన కులీకులకు యుద్ధములో పనిచేసిన అభ్యర్థులకు, రిజర్విస్టులకు 40 యేండ్లు వయస్సువరకున్ను (ఇ) ఫ్రెంచిభాషద్వారా విద్యనేర్చుకొనుటకు ఇండియాలోని మాజీ ఫ్రెంచి స్థావరములందున్న అభ్యర్థులకు 5 యేండ్లవరకున్ను (ఎఫ్) భారతీయులుగా సంతరించుకొనుటకు తరలివచ్చినవారికి (తరలివచ్చినట్లు తెలుపుకొనుటకు అభ్యర్థి సరోగసీ సంబంధిత అధికారి వారి సర్టిఫికేటు దాఖలుపరిచిన) 3 యేండ్లవరకున్ను (జి) తాత్కాలిక లేబర్కు/పనులు నిమిత్తమై పనిచేయువారు 25 యేండ్లలోపుగా రైల్వేలో ఉద్యోగములకు చేరిన యెడల వారి సర్టిఫికేటు దాఖలుపరచిన కాలమంతయు 10 వ కేటగిరీకి మాత్రము సడలింపబడును. ఈ ఉద్యోగ కేటగిరీకి వయోపరిమితి తేది 10—1—1966 తో నిర్ణయించుకొనవలెను.

రైల్వేలోను, ప్రభుత్వములోను ఉద్యోగము చేయుచున్నవారు తమ శాఖ అధికారుల ద్వారా దరఖాస్తులు పంపుకొనవలెను. ఈ దరఖాస్తులపై సంబంధముగల అధికారి దరఖాస్తులో పేర్కొనబడిన ప్రత్యేకింపబడిన స్థానమునందు పంపకమునుచేసి తగినదానా, అధీనము తెలుపు స్థానము వేసి 10—1—1966 తేదీలోగా చేరునట్లు పంపవలెను. లేకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూ సమయములో తమ అధికారులనుండి నిరాక్షేపణ సర్టిఫికేట్లు దాఖలుపరచవలెను.

అన్ని వివరములతో జాగ్రత్తగా భర్తీచేయని దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. అభ్యర్థులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏవిధముగా కాన్వాసు చేసుకొన్నా, అభ్యర్థి ఈ ఉద్యోగములకు అనర్హుడు కాగలడు. ఎన్నుకోబడిన అభ్యర్థులకు ఉద్యోగ విషయమై ఎట్టి హామీలు ఇవ్వబడవు.

అభ్యర్థి తాను ఇటీవల తీసికొన్న పాస్‌పోర్టు సైజు ఫోటోను దరఖాస్తునందు నిర్ణయించిన స్థలములో అతికించవలెను.

| క్రమ సం. | కేటగిరీలు | జీతం స్కేలు | ఖాళీల సంఖ్య | రిజర్వేషన్ ఎస్.సి | ఎస్.టి. |
|---|---|---|---|---|---|
| 1. | కేబిల్ జాయింటర్ | రు. 110—180 ఎ.ఎస్. | 2 | — | — |
| 2. | వైర్‌మెన్ | డిటో | 7 | 2 | 1 |
| 3. | స్విచ్‌బోర్డు అటెండెంట్ | డిటో | 10 | 2 | 2 |
| 4. | పంపు ఫిట్టర్ | డిటో | 2 | 1 | — |
| 5. | ఫిట్టర్ వైర్‌మెన్ | డిటో | 7 | 1 | 1 |
| 6. | డీసెల్ ఇంజను డ్రైవర్లు | డిటో | 6 | 1 | 1 |
| 7. | లైన్‌మెన్ | డిటో | | | |
| 8. | లైన్‌మెన్ వైర్‌మెన్ | డిటో | 6 | 1 | 1 |
| 9. | ఫిట్టర్ | డిటో | 1 | — | — |
| 10. | స్టేషనరీ ప్లాంట్ అటెండెంట్ | రు. 75—110 ఎ.ఎస్. | 25 | 4 | 3 |

అర్హతలు: (i) కేటగిరీ నెం. 1 నుండి 9 వరకు. వయస్సు 18 నుండి 25 సం.లు.

విద్యార్హతలు:

(ఎ) ఫైనల్ viii లేక దానికి సమానమైన పరీక్ష అయియుండవలెను. లేక సాధారణమైన ఇంగ్లీషు మరియు ప్రాయము వచ్చియుండవలెను. కేటగిరీ నెం: 3 నకు మెట్రిక్యులేషన్ కావలెను.

(బి) ఐ. టి. ఇన్‌స్టిట్యూట్ కోర్సు పరీక్ష అయియుండవలెను. లేక గుర్తింపబడిన సంస్థనుండి దానికి సమానమైన అర్హత పొందియుండవలెను. మరియు ఆ యా వృత్తిలో ఒక యేడాది అనుభవమున్ను, స్వయముగా పనిచేయుగల శక్తియు కలిగియుండవలెను. లేదా రాష్ట్రప్రభుత్వమునందుగాని లేక పేరుగల యే ఫలమునందుగాని ఒక యేడాది అనుభవం గడించి, స్వయముగా తన వృత్తి చేయుగలిగి యుండవలెను.

(ii) కేటగిరీ 10: వయస్సు: 18 నుండి 25 యేండ్లు.

అర్హతలు: (ఎ) ఇంగ్లీషు చదివి యుండవలెను.

(బి) ఎలెక్ట్రికల్ మరియు డీసెల్ పంపులు, జనరేటర్లు నడుపుటలో యేడాది అనుభవము యుండవలెను.

దులీప్ ట్రాఫీ ఫైనల్స్

# 123 పరుగులకే మధ్యమండలం ఆలౌట్

మద్రాసు, డిసెంబర్ 24: నేడిక్కడ మధ్య మండలం, దక్షిణ మండలం నడుమ ప్రారంభమైన దులీప్ ట్రాఫీ క్రికెట్ ఫైనల్స్‌లో మధ్య మండలం జట్టు లంచ్ విరామ సమయం తర్వాత 45 నిమిషాలకు 123 పరుగులుచేసి ఆలౌట్ అయింది.

మధ్యమండలం టాస్ గెలువడంతో ఆ జట్టు నాయకుడు సుంద్రేకర్ తమజట్టు బ్యాటింగ్ ప్రారంభించాలని నిర్ణయం చేసుకున్నాడు. అప్పటికున్న వాతావరణంలో బి. జి. ఖార్, వి. సింగ్రికర్‌లు మధ్యమండలం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించారు. అంత్ వికాసమునుపటూనికి తన జట్టు రెండు వికెట్లు నష్టానికి 99 పరుగులు చేసింది.

రెండవజట్టులోని సభ్యుల వివరము: మధ్యమండలం: బి. జి. ఖార్, వి. సింగ్రికర్, ఎస్. ఎ. టల్పాడే, సాయిమంకడింగ్, వి. ఎన్. సుంద్రేకర్, వి. ఆర్. మూర్తి, ఎ. జగదేవ్, పి. ఎస్. ఘోటే, ఎస్. హబిబియా, రాజసింగ్, సి. జి. జోషి, 12 వ ఆటగాడు హాలీ.

దక్షిణమండలం: శ్రీనివాస (కెప్టెన్) నటుపడి నవాజ్, టి. కె. కుందేలన్, వి. సుబ్రహ్మణ్యం, పి. కె. బలియుప్పు, ఎస్. వెంకటరాఘవన్, ఎ. జి. మిల్కాసింగ్, టి. ఎస్. చంద్రశేఖర్, అదిల్‌ఆలీ, జేన్, ప్రసన్న, 12వ ఆటగాడు రామన్.

## దక్షిణ మండలంచే 90పరుగులు

మద్రాసు, డిసెంబరు 24: నేడిక్కడ ప్రారంభమైన దులీప్ ట్రాఫీ క్రికెట్ పోటీ ఫైనల్స్‌లో టీ విరామ సమయానికి దక్షిణ మండలం జట్టు ఒకవికెట్ నష్టానికి 90పరుగులు చేసింది. అంతకు ముందు మధ్య మండలం జట్టు 123 పరుగులకు ఆలౌట్ అయింది.

## ఆస్ట్రేలియా క్రికెట్

అడిలాయిడ్, డిసెంబరు 24: దక్షిణ ఆస్ట్రేలియా, ఎం. సి. సి. జట్టుమధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియా జట్టు ఏడు వికెట్ల నష్టానికి 459 పరుగులుచేసి డిక్లేర్ చేసింది. షెల్ 202 పరుగులు (నాటవుట్) చేశాడు.

అతర్వాత ఎం. సి. సి. తన మొదటిఇన్నింగ్స్ ప్రారంభించి టీ విరామసమయానికి మూడు వికెట్ల నష్టానికి 7 పరుగులు చేసింది.

## ఆంధ్రరాష్ట్ర టెన్నిస్ పోటీలు

### జనవరి 31 నుంచి ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 23: ఆంధ్ర రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు జనవరి 31 వ తేదీనుంచి ఇక్కడ ప్రారంభమవుతున్నాయి.

పోటీకి తోడు గుంటూరు, విజయనగరాలలో ఎగ్జిబిషన్ పోటీలు కూడా వుంటాయి.

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ సంఘం కార్యదర్శి శ్రీ నరసింహారావు నిన్న ఇక్కడ ఈ విషయాన్ని తెలియజేస్తూ కొలంబియా, గ్రీస్, అమెరికా, హంగరీ లాటగాండ్రు కూడా ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనగలరని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ సంఘం కార్యదర్శిగా ఈ క్రిందివారు ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి; ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎం. ఆర్. అప్పారావు, ఎ. కె. కె. సుందరియార్, ఎ. అప్పన్నదొర, మహమ్మద్ హుస్సేన్, వెంకటగిరి కుమారరాజా; కార్యదర్శి—రాజాగారు సింహారావు, సంయుక్త కార్యదర్శి—శ్రీ బి. నారాయణరావు దొర, కోశాధికారి—శ్రీ జి. వి. చౌదరి.

## అఖిల భారత తంతి తపాలా మహోత్సవాలు

### ఫిబ్రవరి 6 నుండి 11 వరకు విజయవాడలో

విజయవాడ, డిసెంబరు 21— అఖిల భారత తంతి తపాలా శాఖ ఉద్యోగుల (మూడవ తరగతి) సంఘ 9 వ అఖిలభారత మహాసభలు ఇక్కడ ఫిబ్రవరి 6 నుండి 11 వరకు జరుగుతాయి. కేంద్ర తంతి తపాలా శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ మహాసభలకు ప్రారంభోత్సవం చేస్తారు. తంతి తపాలా శాఖ డైరెక్టరు జనరల్, తంతి తపాలా బోర్డు సభ్యులు, (సముఖ కార్మిక నాయకులు ఈ మహాసభలలో పాల్గొంటారు. ఈ సందర్భంలో ఫిబ్రవరి 7 వ తారీఖున "ఉత్పత్తి—దేశపు (సమాజము)" అనే విషయమై ఒక ప్రత్యేక గోష్ఠి నిర్వహింపబడుతుంది. అఖిలభారత 'ప్రొడక్టివిటీ కౌన్సిల్' అధ్యక్షులు డాక్టర్ పి. ఎస్. లోక్ నాథన్ ఈ గోష్ఠిని ప్రారంభిస్తారని ఆంధ్ర సంఘ కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి ప్రకటించారు.

—:o:—

## పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయసంఘం సమావేశం

తణుకు, డిసెంబరు 10—పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘం మహాసభలు ఈ నెల 11, 12 తేదీలలో ఇక్కడ జరిగాయి సంఘాధ్యక్షులు శ్రీ ఎం. రాజగోపాలరావు అధ్యక్షత వహించారు. సర్వ శ్రీ పి. శ్రీరామమూర్తి, రంగారావు రామకృష్ణయ్య, పిడుగురాజు (తణుకు మండలి సభ్యులు) గారలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పత్రిక నిర్వహణ, సంఘం కార్యకలాపాలు సమీక్షించారు.

వైదా, పోస్టాఫీసు రాకపోకలను అరికట్టాలను, యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లకు శ్రద్ధాంజలి ఘటిస్తూ తీర్మానం చేశారు. (స్వ. వి.)

ఈనెల 16 వ తేదీన విశాఖపట్నం విమానాశ్రయంలో నేపాల్ రాజదంపతులకు రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ నూతల రామచంద్రారెడ్డి స్వాగత మిస్తున్న దృశ్యం.

# కొల్లేటి ప్రాంతంలో ఉపరాష్ట్రపతి పర్యటన

## ఉప్పుటేరులో లాంచీపై విహారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

ఆకిడిపుడి, డిసెంబరు 24: ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుసేన్ ఈ ఉదయం ఒక ప్రత్యేక రైలులో 8 గంటలకు బయలుదేరి సుమారు 50 మైళ్ల దూరంలో ఉన్న ఆకిడిపుడికు వెళ్లి అక్కడినుంచి కారులో అర్కడికి ఒక మైలు దూరంలో ఉన్న ఉప్పుటేరుమీద నిర్మించిన రోడ్డు (ప్రస్తుతపరకు వెళ్లి, అక్కడినుండి ఉప్పుటేరునుంచి దాదాపు మూడు మైళ్ల స్టీమ్ లాంచిలో వెళ్లి బుడమేరు, కొల్లేరు, ఉప్పుటేరులపట్ల (ప్రతి సంవత్సరం కలుగుతున్న వరద (ప్రమాదవిషయాలు తెలుసుకున్నారు.

ఉపరాష్ట్రపతి (ప్రయాణంచేసే ప్రత్యేక 'సెలూన్' కు (ప్రత్యేక రైలులు అగిలించారు. వారితోపాటు డా. కె.ఎల్. రావు, ఆంధ్ర రాష్ట్రమంత్రులు శ్రీయుతులు చెంచు రామానాయుడు, ఎం. ఆర్. అప్పారావుకూడ (ప్రయాణంచేశారు. రైల్వే, రేడియో, రెవిన్యూ, పబ్లిక్‌వర్క్స్, విద్యుచ్ఛక్తి శాఖల అధికారులు, పత్రికా (ప్రతినిధులు, పార్లమెంటు, శాసన సభ్యులు కొందరు ఆ రైలులో (ప్రయాణం చేశారు.

గుడివాడలో ఈరైలు రన్నింగుషెడ్డులోకి అక్కడ పార్లమెంటు సభ్యులు శ్రీ మగంటి అంకిరెడ్డి, పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ వై. వెంకటేశ్వరరావు మొదలగు (ప్రముఖులు ఉపరాష్ట్రపతికి పుష్పమాలలు సమర్పించారు. ఆకిడిపుడి కృష్ణాజిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ విశ్వనాథం కోటేశ్వరరావు ఉపరాష్ట్రపతికి పుష్పమాలలు సమర్పించారు. బుడమేరు రైతు సంఘం తరపున అధ్యక్షులు శ్రీ పర్వతనేని బుచ్చ శంకరరావు, కార్యదర్శులు శ్రీయుతులు వై. వెంకటరావు, బి. వెంకటేశ్వరరావు ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు. ఆకిడిపుడి పంచాయితీ బోర్డు మండలి కాంగ్రెసు సంఘం తరపున ఒక స్వాగతపత్రం సమర్పించబడింది.

బుడమేరు రైతుసంఘంవారు సమర్పించిన విజ్ఞాపనపత్రంలో మురుగు నీరు కాలువలు ఇంకా పెంచుచేసి లోతుచేసి దారుచేయాలని, పాటంతట అవే పడే తలుపులు 'ఆటోమేటిక్ షట్టర్లు' ఏర్పాటుచేయాలని, బుడమేరు గట్టు ఎత్తుచేయాలని, దానిని పెద వెడ్డగుడి వరకు పొడిగిస్తే పంట పదింపేల ఎకరాలు పొగు అవుతుందని పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి స్టీం లాంచి దూరం సుమారు ముప్పైమైళ్లుగంట సాగించారు. ఉప్పుటేరులో ఒక బోటుమీద ఒక కుటుంబం యావత్తు దేవయాత్ర గడుపుతూ, స్త్రీకూడ బోటు నడపటం చూసి ఆశ్చర్యం (ప్రకటించారు. పెదగుమ్మలూరు మురుగుకాలువవరకు పోయి తిరిగివచ్చారు. ఆకిడిపుడి స్టేషన్ చేరుకుని అక్కడ సెలూన్‌లోకి (ప్రవేశించేసరికి సర్కార్ ఎస్కార్టు ఆ స్టేషన్ చేరుకుంది. ఆ రైలులోని (ప్రయాణికులు అంతా ఎంతో ఆదుర్దాగా ఉపరాష్ట్రపతిని దర్శించడానికి సెలూన్ తలుపులు మూసి ఉండటంతో ఆశాభంగం పొందారు. గుడివాడ, కైకలూరు, ఆకిడిపుడి స్టేషనులలో చారాపంది (ప్రజలు ఉపరాష్ట్రపతికి జేజేలు చేశారు. ఆకిడిపుడి స్టేషన్‌లో రైల్వేడివిజన్ సూపరింటెండెంటు శ్రీ బోస్ రైల్వే అధికారులను, డ్రైవర్లను సెలూన్‌లను ఉపరాష్ట్రపతికి పరిచయం చేశారు.

## పౌరశిక్షణ శిబిరంలో ఉపరాష్ట్రపతి ఎదుట ప్రదర్శనం

విజయవాడ, డిసెంబరు 24: విజ్ఞాన సౌధంలోనికి ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ ఇక్కడ జరిగిన కార్యాలయ మరియు పౌరశిక్షణ శిబిరంలో పిల్లలపాటు తున్నారు (ప్రదర్శించిన పౌరశిక్షణ కార్యక్రమాలన్నీ తిలకించారు. వీరిలో అడపిలలంగా విద్యార్థులచేత ప్రదర్శనగా తీసిన టూరిస్ట్ బాలుంది చిత్రాలు.

శ్రీరాజేశ్వరరావు స్వాగతమిచ్చారు. సైనిక కవాతు కార్యక్రమం చేసిన బలిగిన అర్హత పొందారు, అన్నిప్రదేశాలకు సమానంగా ప్రదర్శించారు. ఒక బ్రతుకుమీద మరొకటి దాడి చేయటం, ఒకరు అయ్యలు దాడి పడగొట్టటం, ఆ దాడిలో వస్త్రం కిందపడి పోవటం (ప్రదర్శించారు. ఇది తలించి నప్పుడు చేలంసిన యుద్ధరంగంలో ఉన్నట్లే అనిపించింది. తరువాత ఒక సామాన్య పెట్టె కునే ఇల్లు తగలబడటం, అగ్నిమాపకదళంవారు వెంటనేవచ్చి ఆ మంటలను చల్లార్చటం, విమానదాడిలో గాయాలు తగిలినవారికి వెంటనే చికిత్సచేయటం మొదలగు అంశాలు (ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్నంతా శ్రీ బి.కె. మూర్తి జరుగుతున్నంత యథాతథంగా వ్యాఖ్యానం చేశారు.

తరువాత మాజీ సైనికుల తరపున శ్రీ చంద్రయ్య ఒక నివేదికను ఉపరాష్ట్రపతికి సమర్పించారు.

కృష్ణాజిల్లా వాస్తవ్యులు 7 గురు సైనికులు పంపబడినవారని, వారి కుటుంబంవారికి ఈ తరుణంలో సహకారంకాక వారికి ఉపయోగపడే మరో విధంగా సహాయం కల్పించి భారతీయ మహిళామండలివారు కృషిచేశారని సబ్ కలెక్టరు శ్రీ కుప్పారావు (ప్రకటించారు. రెడ్ క్రాస్ సంఘం తరపున శ్రీ కపిల చినవెంకటరావు ముగురికి కుట్టుమిషన్‌లు ఉపరాష్ట్రపతిద్వారా బహూకరించారు. అందులో రాజమ్మ విజయవాడ వాస్తవ్యులైన శ్రీ ఎల్లయ్య భార్య. మిగతావారికి జీవించడానికి చిన్న దుకాణం పెట్టుకునే పనికి కల్పిస్తామని (ప్రకటించారు.

## ఉపరాష్ట్రపతి దైవభక్తి

విజయవాడ, డిసెంబరు 24: నిన్న సాయంకాలం మాంటిసోరి హైస్కూలునుండి గాంధి సర్వస్వంపోతూ దారిలో ఒకటి లోనంలో పిక్నిక్ పీనుగున్నన్న పనిచేసుకు పోయి అక్కడ (ప్రార్థన సమయం కావటం వలన (ప్రార్థన చేశారు. తరువాత వారు పనిచేసుకు పోయి తమ దైవభక్తిని, ఆనందాన్నిని (ప్రకటించుకున్నారు.

# శాస్త్రవేత్తలు, సైనికాధికారుల మధ్య సమన్వయం అవసరం

## —డాక్టర్ భగవంతం వివరణ

("ఆంధ్రపత్రిక" (ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 23: సైన్యాన్ని అధునికంగా రూపొందించేందుకుగాను, విజ్ఞాన శాస్త్రవేత్తలకు రక్షణ శాఖాధికారులకు మధ్య సమన్వయం కుదిర్చేందుకు కృషి జరగాలని రక్షణశాఖ శాస్త్రీయ సలహాదారు డాక్టర్ ఎస్ భగవంతం యువతీ యువకుల ఇక్కడి పర్యటనలో పేర్కొన్నారు.

ఈ అల్పకాలిక పరిధిలో దేశంలో అభివృద్ధి శాస్త్రీయ సంకేతాలు (ప్రతిభ, పరిశ్రమలు గొప్పగా పెంచుకోవాలని డాక్టర్ భగవంతం పేర్కొన్నారు. నేటి సాయంత్రం ఇక్కడ 'విజ్ఞాన శాస్త్రం—రక్షణ' అనే అంశంపై (ప్రసంగిస్తూ డాక్టర్ భగవంతం పై అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ఈ సందర్భంలో జరిగిన సభకు సిద్ధార్థ శ్రీప్రకాశం అధ్యక్షత వహించారు.

ఇటీవల ఇరాక్—పాకిస్థాన్ మధ్య జరిగిన పోరాటం తదితర సరిహద్దుల మీద జరిగిన సంఘటనలు దేశాన్ని కుదుపు సమస్యగా తెలియజేసి విషయం బాగా గుర్తుచేసినట్లు డాక్టర్ భగవంతం పార్టు వ్యక్తపరిచారు. విజ్ఞానశాస్త్రానికి సంబంధించినంతవరకూ ఈ వైఖరి పార్టనీయమని ఆయన అన్నారు. దిగుమతులతో సాధ్యమే (ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలే (ప్రస్తుతం విధానం అర్థిక వ్యవస్థలో స్వయంసమృద్ధి సాధనను దోహదం చేస్తుందని ఆయన వివరించారు.

1958 లో రక్షణ శాఖ వారు నెలకొల్పిన పరిశోధన, అభివృద్ధి సంస్థ, రక్షణదారులకు సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చేందుకు కృషి చేయాలని డాక్టర్ భగవంతం చెప్పారు. వీరిధరకాల సందర్భంగంగా రూపొందించబడుతోందని, (ప్రస్తుతం యుద్ధరంగ అవసరాలు కూడా తీర్చబడుతున్నాయని ఆయన తెల్పారు.

సైన్యానికి ఆహారం సమకూర్చే విషయంలో పరిశోధనకు ప్రాముఖ్య సామ్యం వ్యయం అయిందని ఆయన అన్నారు. వివిధ పరిస్థితులలో సైన్యానికి సలహాకాల పుష్టికర ఆహారం పరిశీలన చేయవలసి ఉంటుందని ఆయన వివరించారు. రక్షణ శాఖలోని ఆయుధ విభాగంవారు ఇటీవల పత్తర ఫలితాలను యిచ్చే పెద్ద కార్యక్రమాలను చేపట్టినట్లు డాక్టర్ భగవంతం తెలియజేశారు.

శత్రువులు మందుగుండు నాటిన గనులను విధ్వంసం చేసే సాధనం ఇప్పుడు ఉత్పత్తితో ఉందని ఆయన పేర్కొన్నారు. ఆయన ఇలా అన్నారు: "ఎలక్ట్రానిక్స్ రంగంలో కూడా గణనీయమైన అభివృద్ధి సాధించాము. భారత్ ఆప్టుడే రాడార్ ఉత్పత్తిలో (ప్రవేశించింది. ఈ సందర్భంలో కొంత గణనీయమైన విజయం సాధించాము.

"రక్షణ శాఖలోని ఏరోనాటిక్స్ విభాగం వారు ఒక కొత్త తరహా జెట్ ఇంజన్ గల విమానాన్ని రూపొందించి అభివృద్ధి చేశారు. తమ పరిశోధనను, సైనిక కార్య కలాపంకు పర్తింపు జేసేందుకు విజ్ఞాన శాస్త్రవేత్తలు అనేక విధాలుగా తీవ్ర కృషి చేస్తున్నారు. (ప్రస్తుత తరుణంలో విజ్ఞాన శాస్త్రం, రక్షణ ఎడాపెడా పుండడం అసాధ్యం.

"శాస్త్రీయ పరిశోధనల్లో దేశానికి నిర్దుష్టమైన రక్షణావసరాలు తీర్చడానికి దోహదం చేస్తుంది. కాబట్టి విజ్ఞాన శాస్త్రవేత్తల మేధా సంపత్తిని పూర్తిగా దేశ రక్షణకు వినియోగించుకోవాలి. రక్షణ వ్యూహం రూపొందించేందుకు విజ్ఞాన శాస్త్రవేత్తలు సహకరించాలి.

"సమన్వయం అనేదాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలు రక్షణ దళాలు మధ్య ఆరోగ్యం పెంపొందాలి. ఈ రెండింటి మధ్య సమన్వయం సమర్థవంతంగా పెంచి ఇబ్బందులు పూర్వాయి. సైన్యానికి ఆయుధాలు సంబంధించి పరిశోధన చేయడంకు మొత్తం పద్ధతి పద్ధతి. విద్యార్థులందరి దృష్టిని పరిశోధనలు (ప్రతి వారు ఎప్పుడూ ఆత్రుతంగా వుండాలి" అని డాక్టర్ భగవంతం సలహా ఇచ్చారు. భారత్ బయోకెమికల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం. ఎస్. వృక్షాచార్య గుప్తర్ (ప్రభృతులు సభకు స్వాగతం చెప్పారు. శ్రీ సి. రామస్వామి సభకు సమన్వయం చేశారు.

—:o:—

## అభివృద్ధికి భారీ పరిశ్రమలు

### భారతలో కానవచ్చే లోపం: ఉస్మానియా ఆచార్యుని వివరణ

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 21—అమెరికా, రష్యా, జపాన్, ఇంగ్లండ్ దేశాలలో భారీ పరిశ్రమలలోని ఉత్పత్తిని పెంచడానికి సంబంధించి ఒక చేయి ఉన్నదనీ, ఇది మన దేశంలో దానికన్నా పెచ్చుపెరుగుతుందనీ ఉస్మానియా భారత ఆర్థిక శాస్త్ర సంస్థలో ఉస్మానియా విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగ (ప్రధానాచార్యులు డాక్టర్ గీతత్ మథుర్ ఇటీవల కూడా చెప్పారు.

ఆ దేశాలలోని భారీ పరిశ్రమలు ఉత్పత్తిలో చాలా భాగాన్ని తిరిగి ఉత్పత్తికి వినియోగిస్తున్నారనీ, మన దేశంలో ఈ వినియోగం ఇరవై శాతం మించి లేదనీ, దీనిని 70 శాతం వరకు పెంచవచ్చునని ఆయన అన్నారు. అందువల్ల శీఘ్రంగా అభివృద్ధి సాధించవచ్చునన్నారు.

ఇతర దేశాలపై ఆధార పడకుండా మన దేశంలో చిన్న భారీ పరిశ్రమలను నెలకొల్పి, త్వరితగతిని అభివృద్ధి చెందవచ్చునన్నారు.

ఈ సభకు సంస్థలోని ఆచార్యుడు శ్రీ ఎన్. వి. అయ్యర్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు మోహన్‌సింగ్, కె. ఎస్. శ్రీ పాదరాజు, రామకృష్ణమూర్తి కూడ మాట్లాడార

# కంజర్‌కోట ప్రాంతంలో పాక్ బలాల కేంద్రీకరణ

## కచ్ కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనపట్ల భారత్ తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 : కచ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కంజర్‌కోట ప్రాంతంలో సైన్యం కేంద్రీకరించటాన్ని మానుకోవలసిందని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరింది.

పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయానికి నేడు అందజేసిన లేఖలో భారత ప్రభుత్వం పై విధంగా తెలిపింది.

ఆ లేఖలో ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొన్నారు :

కంజర్‌కోట ప్రాంతంలో పాకిస్తాన్ బలాలు కందకాలు త్రవ్వుతున్నాయి. నవంబర్ 30వ పాకిస్తాన్ తన సాయుధ మూకలను డింగ్—మురాయ్ గస్తీ మార్గం ఇవలకి పంపింది. కంజర్‌కోట ప్రాంతంలో అధిక సంఖ్యలో సైనిక శకటాలను వారు తెచ్చి నిలిపారు.

కచ్ ఒప్పందానికి విరుద్ధమైన చర్యల వల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడ గలదు. దానిని పాకిస్తాన్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుంది.

కచ్ బాడవ ప్రాంతంలో భారత బలాల గస్తీ చర్యలను గురించి పాకిస్తాన్ చేసిన ఆరోపణలు నిరాధారం. భారత బలాలు తమ గస్తీ చర్యలలో కచ్ ఒప్పందం షరతులను ఎన్నడూ ఉల్లంఘించలేదు.

నవంబర్ 29న పాకిస్తాన్ పంపిన పత్రానికి సమాధానంగా నిన్నటి లేఖను పంపటం జరిగింది.

—:o:—

# 7 సీజన్లలో గోదావరి బరాజ్ నిర్మాణం

## అధికారప్రతినిధి వివరణ

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 24 : 17కోట్ల రూపాయల ఖర్చుతో దుమ్మెర్లగూడెం వద్ద గోదావరిపై నిర్మించనున్న బారేజి నిర్మాణం ఏడు సీజనులలో పూర్తి కాగలదని అధికార ప్రతినిధి తెలియజేశారు.

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎస్. మల్లారెడ్డి రేవు భువనేశ్వరంలో గోదావరి డెల్టా రైతు మహాసభలో ప్రసంగిస్తూ, రైతులు 5 ప్రస్తావిత చెల్లించే పద్ధతిగా ఎకరానికి 50 రూపాయలు చెల్లించడానికి అంగీకరించే పక్షాన బరాజ్ నిర్మాణానికి వచ్చే ఖర్చు మాపంలో శంకుస్థాపన జరుగుతుందని తాము హామీ ఇచ్చగలమని ఆ సభలో శ్రీ సుబ్బారెడ్డి చెబుతారని భావిస్తున్నారు. ప్రధాని శ్రీ శాస్త్రి ఈ శంకుస్థాపన జరుపవచ్చును. రైతులవద్దనుండి వసూలయ్యే డబ్బు 10 కోట్ల రూపాయలవరకు ఉంటుందని కొన్నప్పటికీ మిగిలిన 7 కోట్ల రూపాయలు ప్రభుత్వమే సమకూర్చుకోవలసి ఉంటుందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

1966—67లో రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి 1.50 కోట్లు ఖర్చు చేస్తారు. అంటే ఇంతకుముందు ఆమోదించబడిన మిగిలిపోయిన పథకాలకు 3.5 కోట్లు కావలసి ఉండటం దృష్ట్యా వచ్చే ఏడు కొత్త రోడ్డు నిర్మాణాలకు పూనుకునే వీలు ఉండదని అధికార వర్గాలు చెప్పారు.

# రామగుండం థర్మల్ స్టేషన్ కొన్ని చిక్కులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 24 : రామగుండంలో డాక్టర్ ధర్మతేజ నెలకొల్పగలదని బహుళ ప్రచారమైన నెహ్రూ థర్మల్ విద్యుత్ కర్మాగారం కొన్ని "ప్రతిబంధకాలను" ఎదుర్కొంటున్నట్లు ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈ కర్మాగారానికి అవసరమయ్యే పది కోట్ల రూపాయల విలువగల విదేశీద్రవ్యం సమకూర్చుకోలేకపోయినట్లు, అయితే 8 కోట్ల రూపాయల స్వదేశీద్రవ్యాన్ని మాత్రం సమకూర్చుకోవడం కష్టంగా వున్నదని డాక్టర్ ధర్మతేజ రెండు సార్లు తెలిపారు.

డాక్టర్ తేజ తాను సమకూర్చుకోలేకపోతున్నవిదేశీద్రవ్యం రు. 8కోట్లు విదేశీద్రవ్యం రూపంలో లభించేటట్లయితే, ఆ ఎనిమిది కోట్లు తానివ్వడానికి రాష్ట్రప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

ఈ సూచనకు డాక్టర్ తేజ రెండు మాసాల అనంతరం ప్రత్యుత్తరమిస్తూ, భారత్—పాక్ పోరాటంవల్లనూ రు. 18 కోట్ల మేరకు విదేశీద్రవ్యం సమకూర్చుకోగలడం కూడా తమకు కష్టంగానే వున్నట్టు తెలిపారు.

భారత్—పాక్ పోరాటం మూలంగా మార్కెట్‌లో డబ్బుకు కటకటగా వుండటం కూడా అయన చెప్పారు.

# 26 న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

## జైపూర్ కాంగ్రెస్ సభల వాయిదాపై చర్చించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 23: జనవరి 11 నుంచి జైపూర్‌లో జరుగవున్న కాంగ్రెస్ బహిరంగ సభలు వాయిదా వేసే విషయమై కాంగ్రెస్ కార్యకర్తల ఈ నెల 26 న చర్చిస్తారు.

సమావేశాన్ని [illegible] రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్, [illegible] కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ [illegible] పాల్గొంటారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ఈ నెల 23వ తేదీన విజయవాడలో గాంధిపర్వతంపై మొక్కను నాటి ఉద్యానవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేసిన దృశ్యం.

# దేశాల మధ్య సదవగాహన

## శాస్త్రి ఆకాంక్ష

కలకత్తా, డిసెంబరు 24 : నూతన సంవత్సరంలో అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గి, వివిధ దేశాల మధ్య సదవగాహన సహృద్భావం పెంపొందగలదన్న ఆకాంక్షను ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ వ్యక్తంచేశారు.

శాంతినికేతన్ ప్రసరించేటి శాంతి, సదవగాహన కిరణాలు ప్రపంచ వ్యాపితం కాగల వన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

శ్రీ శాస్త్రి విశ్వభారతి స్నాతకోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ, శాస్త్రీయ, సాంకేతిక రంగంలో సాధించిన ప్రగతిసంబంధి పూర్తి ప్రయోజనాన్ని ప్రపంచదేశాలు పొందలేకపోతున్నందుకు విచారం వ్యక్తం చేశారు.

# ప్రధాని శాస్త్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

చెప్పారు.

తాష్కెంట్ సమావేశంలో భారత్‌పై ఖరీదైన పట్టు విడుపు ఉండలేవా అని ప్రశ్నించగా, సమావేశం జరిగినప్పుడు పట్టూ విడుపులు తప్పనిసరి, అయితే అక్కడ జరిగే చర్చలపైనే ఆధారపడివుందనే ఆయన జవాబిచ్చారు.

తమ బర్మా పర్యటనను గురించి ఆయన క్లుప్తంగా వివరించారు.

విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ హఠాత్తుగా మాస్కోవెళ్లటానికీ, తాష్కెంట్ సమావేశానికీ ఏదైనా సంబంధం ఉందా అని ప్రశ్నించగా, శ్రీ గ్రోమికో అప్పీలు పైనే ఆయన అక్కడకు వెళ్లారు, డిసెంబరు 23, 24 తేదీల్లో కలుసుకోగలమని శ్రీ గ్రోమికో తెలియజేసినందువల్ల, సహజంగా మాస్కో చేరేందుకుగాను ఆయన అనుకున్న దానికన్నా ముందు బయలుదేరాలని శ్రీ శాస్త్రి చెప్పారు.

సోవియెట్ విదేశాంగ మంత్రితో చర్చలలో తాష్కెంట్ సమావేశం ప్రస్తావన కూడా రావటం సహజమని ఆయన చెప్పారు.

సమావేశాన్ని గురించి, సోవియెట్ ప్రభుత్వం, ఎట్టి ప్రతిపాదనలూ, సూచనలూ చేయలేదని ప్రధాని చెప్పారు. పంచాయతీల స్థాయిలో, కార్యక్రమం తాష్కెంట్‌లోనే నిర్ణయించబడుతుందన్నారు.

అనవసరమనిపించినప్పుడల్లా, తమకూ అయూబ్‌కు మధ్య సంభాషణలు జరగేటప్పుడు సోవియెట్ ప్రధాన కోసిగిన్ కూడా ఉండగలరని ప్రధాని చెప్పారు.

తాష్కెంట్‌నుంచి తిరిగి వచ్చేటప్పుడు కాబూల్‌లో ఆగాలనుకుంటున్నామని, అయితే తేదీనిర్ణయించాల్సి వుందని ఆయన అన్నారు.

బర్మా సందర్శనం గురించి ప్రస్తావిస్తూ అక్కడ సమస్యలు భారతీయులు సమస్యలను గురించి అధ్యక్షులు నెవిన్ ప్రస్తావించారని శ్రీ శాస్త్రి చెప్పారు. శ్రీ స్వరణ్‌సింగ్, బర్మా విదేశాంగమంత్రితో కూడా చర్చలు జరపాలి, ఈ సమస్యలను బర్మా ప్రభుత్వం పూర్తిగా తీవ్రంగా పరిశీలించగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఉభయ దేశాలకు సంతృప్తి కలిగించే పరిష్కారం కనుగొనటం సాధ్యమని భావిస్తున్నామని ఆయన చెప్పారు.

బర్మా అధ్యక్షునితో అరనరికలు లేకుండా, సౌహార్ద్ర పూర్వకంగా సంభాషణలు జరిగినవనీ ప్రపంచంలో శాంతిని కాపాడటం అత్యావశ్యకమన్న అభిప్రాయం ఉభయులూ కలిగిఉందనీ ఆయన చెప్పారు.

భారత్, బర్మాల మధ్య పరిష్కారం కావలసిన ప్రత్యేక సమస్యలేవీ లేకపోయినా నెవిన్‌తో జరిగిన సంభాషణలు ప్రయోజనకరంగానే జరిగినవని శ్రీ ప్రధాని అన్నారు.

పాకిస్తాన్‌తో పోలిస్తే భారత్ పరిస్థితి బర్మా బయట్పరిందా అని ప్రశ్నించగా, ఆ విషయంలో చర్చలు జరిగినవనీ, వారు పూర్తిగా తటస్థంగా వున్నందువల్ల తమ అభిప్రాయాలు వెల్లడించటం వారికి యిష్టంలేనందువల్ల, తాము ఏదైనా చెప్పి వారిని ఇరుకున పడవేయటం తగదు అని అందుచేత విషయం చెప్పారు

# వచ్చే ప్రణాళికలో రేవుల అభివృద్ధికి రు 5 కోట్లు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి కాకినాడ, బందరు, కృష్ణపట్నం, వాడరేవుల అభివృద్ధికి చర్యలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 24 : కలకత్తాలో డిసెంబరు 29 నుంచి జరిగే జాతీయ హార్బర్ల అభివృద్ధి బోర్డు సమావేశంలో కాకినాడ, మచిలీపట్నం, వాడరేవు, కృష్ణపట్నం వంటి రేవుల అభివృద్ధికి అవశ్యకతను గురించి నొక్కి చెప్పాలని, ఈ రేవుల అభివృద్ధికి సంబంధించిన సమస్యల పరిష్కారావశ్యకతను గురించి పేర్కొనాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

(మదరాస్ రాష్ట్రం తరపున పి.డబ్ల్యు. డి. మంత్రి శ్రీ రాఘవులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఆయన ఈ నెల 28 న కలకత్తా వెడతారు.)

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, పది లక్షల టన్నులవరకు రవాణాచేయగల పెద్ద రేవుగా కాకినాడ రేవు అభివృద్ధికి చర్యలు తీసుకోనబడగలదని చెప్పారు.

బందరు రేవును మధ్యరకం రేవుగాను, కృష్ణపట్నం, వాడరేవులను లక్ష టన్నుల సామర్థ్యం గల చిన్నరేవులుగాను అభివృద్ధి చేసే ప్రతిపాదనలు కలవని ఆయన తెలిపారు.

నాల్గవ ప్రణాళికలో రేవుల అభివృద్ధికి అయుతకోట్ల రూపాయలు కేటాయించబడగలవని, రేవులనుంచి ఎగుమతి అయ్యే సరుకులకు ఎగుమతి శక్తిగల చిన్నరేవులుగాను అభివృద్ధి చేసే ప్రతిపాదనలు కలవని ఆయన తెలిపారు.

నాల్గవ ప్రణాళికలో రేవుల అభివృద్ధికి అయుతకోట్ల రూపాయలు కేటాయించబడగలవని, రేవులనుంచి ఎగుమతి అయ్యే సరుకులకు ఎగుమతి శక్తిగల చిన్నరేవులుగాను అభివృద్ధి చేసే ప్రతిపాదనలు కలవని ఆయన తెలిపారు.

బియ్యం అంతర్రాష్ట్ర రవాణాకోసం, ఎరువులను దిగుమతి చేసుకోవడంకోసం రేవులను అభివృద్ధిచేయ తలపెట్టినట్లు ఆయన తెలిపారు.

రేవు ముఖద్వారాన్ని స్థిరీకరించడం, డ్రెడ్జర్ల కొరత మచిలీపట్నం రేవు అభివృద్ధిని ఎదుర్కొంటున్న రెండు పెద్ద సమస్యలని, ఈ సమస్యలను అధిగమించేందుకు పూనా పరిశోధనా కేంద్రంలో ప్రయోగాలు జరుగుతున్నవని ఆయన చెప్పారు.

—:o:—

# హైదరాబాద్ కేంద్రంగా కొత్త రైల్వేమండలం

## ఏర్పాటుకు దురుకుగా సన్నాహాలు : కృపాల్‌సింగ్ వెల్లడి

మద్రాసు, డిసెంబర్ 24 : హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా త్వరలో కొత్త రైల్వే మండలం ఏర్పాటు చేసేదుకు కార్యాలయ సిబ్బంది స్థిరీకరణ, తదితర వ్యవహారాలు ముమ్మరంగా సాగుతున్నాయని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ కృపాల్‌సింగ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

# 31 వ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభలు

## ఫిబ్రవరి 6,7,8 తేదీలలో

విజయవాడ, డిసెంబరు 20 : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘ కార్యనిర్వాహక సంఘ సమావేశం యిక్కడ శ్రీ కోటాల నారాయణరావు అధ్యక్షతన జరిగి, 31 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను 1966 ఫిబ్రవరి 6 నుండి 8 వరకు జరపాలని ఆహ్వాన సంఘాన్ని కోరుతూ తీర్మానించింది.

ఆధునిక భారతీయ భాషల అభివృద్ధి ప్రణాళికక్రింద బాలవాఙ్మయం, క్రొత్తగా అక్షరాస్యులైన వయోజనుల వాఙ్మయాల ప్రదర్శనను నిర్వహించుటకు ప్రభుత్వ సహాయం అర్థించాలని నిర్ణయించారు.

(గ్రంథాలయ సర్టిఫికేట్ కోర్సును తెలుగులో నిర్వహించుటకు సంఘానికి అనుమతి ప్రసాదించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు. ఈ కోర్సును "గ్రంథాలయశాస్త్ర విశారద" గా వ్యవహరించటానికి ఆ విద్యాలయాన్ని "గ్రంథాలయ శిక్షణాలయము" అని నామకరణం చేయటానికి నిర్ణయించారు.

సంఘ కార్యనిర్వాహకవర్గంలోని ఖాళీలకు శ్రీయుతులు హరి ఆదిశేషు, అయ్యంకి వెంకటరమణయ్య, పురిపండ అప్పలస్వామి, ఎన్. పాండురంగారెడ్డి గార్లను ఎన్నుకున్నారు.

# విజయవాడలో ఉపరాష్ట్రపతి

(1 వ పేజీ తరువాయి)

టానికి ప్రయత్నం చేయగలం కాని మానవులు చనిపోవటానికి మనం యిష్టపడం కదా! అందువల్ల పరిశుభ్రమైన నమ్మదగిన నీటిని పౌరులకు సప్లయి చేస్తున్నందుకు విజయవాడ పురపాలక సంఘాన్ని అభినందించారు.

పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఖుద్దూస్ స్వాగతం పలుకుతూ విజయవాడ పట్టణానికి పరిశుభ్రమైన నమ్మదగిన నీటి సప్లయి 1909 లో ప్రారంభమయి నేటి అవసరాలకు తగ్గట్టు వివిధ రీతులలో కృషి జరిగిందని ఇప్పటి జనాభా 2,33,634 కు మొత్తం రోజుకు 40 లక్షల గాలన్ల నీరు సప్లయి అవుతున్నదని 1991 నాటికి జనాభా 6 లక్షలకు పెరిగి 180 లక్షల గాలన్ల నీరు రోజుకు అవసరం అవుతుందని అవసరాన్ని తీర్చటానికి 1963లో 28.74 లక్షల రూపాయల ఖర్చుతో ప్రథమ దశగా ఈ నీటి యంత్రం ప్రారంభ మవుతున్నదని దీనివల్ల రోజుకు 90 లక్షల గాలన్ల నీరు సప్లయి కాగలదని, మిగతా దశల పరిశీలన కూడ పూర్తయి ప్రభుత్వ అమోదంకోసం ఎదురు చూస్తున్నదన్నారు.

ఈ సభకు రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంక రామానాయుడు అధ్యక్షత వహించారు. ప్రజారోగ్య శాఖ సూపరింటెండింగు ఇంజనీయరు శ్రీ పి. రామయ్య నాయుడు నివేదిక సమర్పించారు. పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ దళవాయి సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు. శ్రీ అమిసుల్లా హౌస్సేన్ కొండపల్లి బొమ్మ ఏనుగు అంబారీని ఉపరాష్ట్రపతికి బహూకరించారు. చివరకు సంగీతనాటకఅకాడెమీ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతితింకించిగకళా ప్రదర్శనంతోమొదటి కార్యక్రమం ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వేదుపూరి కృష్ణమూర్తి సంగీత కార్యక్రమం జరిగింది. శ్రీ కె. వి. రెడ్డి పిడేలు, శ్రీ మహాదేవ రాధాకృష్ణరాజు మృదంగం, శ్రీ సర్రా గోపాల కృష్ణయ్య కంకెరా వాయించారు. అనంతరం శ్రీ నాజర్ బృందం 'పల్నాటి భారతం' బుర్రకథ జరిగింది. శ్రీయుతులు చిన్నబ్బాయి, నందిగామ వెంకటేశ్వరరావు సహకరించారు. అనంతరం ప్రభుత్వ కళాశాల, లయోలా కాలేజి, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల బృందవాద్యగానం జరిగింది. ఉపరాష్ట్రపతి ఈ కళా ప్రదర్శనాన్ని శ్రద్ధతో తిలకించి కళాకారులను ఆశీర్వదించారు.

కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు చెంచు రామానాయుడు, ఎం. ఆర్. అప్పారావు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి, సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు కూడా పాల్గొనారు.

ఈ నెల 23వ తేదీన విజయవాడలో మాంటెస్సోరి స్కూల్‌లో సహస్రాబ్ది స్మారకపథకం క్రింద నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి శ్రీ [illegible] పాల్గొనగా [illegible] కూడా ఈ చిత్రంలో [illegible] చూడవచ్చు.

# శాంతి తత్పరతే నిజమైన విజ్ఞత

## లక్ష్యశుద్ధితో కూడిన చర్చలకు వెనుకాడరాదని పోప్ విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, డిసెంబర్ 23: క్రిస్మస్ పండుగ సందేశాన్ని భూత్ శాంతి సౌధ వద్ద పోప్‌పాల్ విజ్ఞప్తి చేశారు. న్యాయవంతమైన లక్ష్యశుద్ధితో కూడిన సంప్రదింపులకు ఎవరూ వెనుకాడరాదని ఆయన అన్నారు.

వియత్నాం యుద్ధంగురించి ఆయన సూటిగా పేర్కొనలేదు కాని, క్రిస్మస్ పండుగ పోరు విరమించవలసిందనీ శాంతి చర్చలు ప్రారంభించవలసిందని గత ఆదివారం నాడు ఆయన చేసిన విజ్ఞప్తి దృష్ట్యా ఈ సందేశంలోని ఉద్దేశం సువిదితం

"స్నేహాన్నీ, శాంతిభద్రతలను పునరుద్ధరించటానికై న్యాయం, లక్ష్యశుద్ధితో కూడిన సంప్రదింపులకు ఎవరూ వెనుకాడరాదు."

శాంతి కేవలం ఉత్తమమైనదేకాక, దానికి మన్నన ఏర్పడినందునే ఈ విధంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

"ప్రస్తుత పరిణామాలను అరికట్టాలి. మీరు అనుసరిస్తున్నది తప్పు దారి. నిదానంగా యోచించాలి. నిజమైన నవిజ్ఞత శాంతిలోనే ఉన్నది. నిజమైన శాంతి ప్రేమ పూరితమైన సఖ్యతలోనే ఇమిడి ఉన్నది" అని ఆయన అన్నారు.

—:o:—

# పాక్‌కు అమెరికా పంపుతున్న సరకులు

## విడుదలకు భారత్ అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23: పాకిస్తాన్‌కు సహాయంగా పంపబడుతున్న సరకులను వీక పక్షంగా విడుదల చేయమని అమెరికా చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ సరకులు అత్యవసర పరిస్థితి సమయంలో నిర్బంధించబడినాయి.

—:o:—

# బ్రిటిష్ విమానాలపై రొడీషియా ఆంక్షలు

శాలిస్‌బరీ, డిసెంబర్ 23: బ్రిటన్‌కు చెందిన విమానాలు చమురు నింపుకోటానికై రొడీషియాలో ఆగటాన్ని స్మిత్ ప్రభుత్వం నేడు నిషేధించింది.

—:o:—

# శాస్త్రి ఆహ్వానానికి నెవిన్ అంగీకారం

కలకత్తా, డిసెంబరు 23—భారత్‌ను సందర్శించవలసిందన్న ప్రధాని శ్రీ శాస్త్రి ఆహ్వానాన్ని బర్మా విప్లవ పాలక మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్ అంగీకరించినట్టు సంయుక్త అధికార ప్రకటన పేర్కొంటున్నది.

# వినోబాజీకి శస్త్ర చికిత్స అనవసరం

## డాక్టర్ల అభిప్రాయం

జంషెడ్పూర్, డిసెంబరు 24 : ఆచార్య వినోబాభావేకు శస్త్రచికిత్స చేయవలసిన అవసరం తప్పిందని ఆయనను పరీక్షించిన శస్త్రవైద్యులు డా. ఎస్. బి. సింగ్ (తాతా మెయిన్ ఆస్పత్రి), డా. వి. ఎస్. సింగ్(పాట్నా వైద్యకళాశాల) తెలియజేశారు.

# ఫిబ్రవరి 14 న పార్లమెంటు బడ్జెట్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 23: వచ్చే ఫిబ్రవరి 14 వ తేదీన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి సందేశం ఇస్తారు. బడ్జెట్ సమావేశాలు 3 నెలలు జరుగుతాయి.

# ప్రణాళిక పెట్టుబడి

(1 వ పేజీ తరువాయి)

9.6 కోట్లు, 2.5 కోట్లు లోటు వున్నది. ఈ లోటును భర్తీచేసే మార్గం ఆలోచించవలసివుంది. కాని యిది సులువుగా చేయగల కార్యమే. మహారాష్ట్రకుల "నిల్వల" విషయం జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుంది.

జనవరి నెలాఖరులోగా యీ ప్రణాళిక సంఘం మొత్తం వార్షిక ప్రణాళికను నిర్ణయించుతుంది.

# రు. 2500 కోట్ల మేరకు విదేశీ సహాయం అవసరం

న్యూఢిల్లీ, డిసెంబరు 24 : ఉప్పు సత్యాగ్రహంలో కీలకపాత్ర తీసుకున్నట్టు నాల్గవ ప్రణాళిక కాలంలో 2500 కోట్ల రూపాయల మేరకు విదేశీ సహాయం అవసరమని ప్రణాళికాసంఘం అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

వివిధ పరిశ్రమల ప్రస్తుతశక్తిని ఉపయోగించుకోవలసిన అవసరం ఏర్పడినందుకోసం విదేశీ సహాయం అవసరమని ప్రణాళిక సంఘం సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

హైదరాబాద్, వరంగల్, ఏలూరు, కాకినాడ విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం విజయవాడ, గుంటూరు, నెల్లూరు ప్రజల పిలుపు మనుసరించి

పర్యటన కార్యక్రమము

మీ జబ్బులకన్నింటికి
కవిరాజ్
పండిట్
దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతిని సంప్రదించండి

హైదరాబాద్ : 1 జనవరి (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.00), 2 జనవరి (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.00) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్ : 35591.

వరంగల్ : 3 జనవరి (ఉ. 7.30 నుండి సా. 4.00) హోటల్ నటరాజ, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్: 262.

ఏలూరు : 4 జనవరి (ఉ. 7.30 నుండి సా. 4.00) వసంతమహల్ లాడ్జి, ఫోన్: 90—A.

కాకినాడ : 5 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) మోడరన్‌కేఫ్ లాడ్జి, వల్లభాయ్‌రోడ్, ఫోన్ : 261.

విశాఖపట్నం : 6 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ ఊటి, డాబాగార్డెన్స్, ఫోన్ : 2331.

రాజమండ్రి : 7 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతివిహార్, ఫోన్ : 267.

మచిలీపట్నం : 8 జనవరి (ఉ. 7.30 నుండి మ. 2.00) ఇంద్రభవన్ హోటల్, ఫోన్: 16.

విజయవాడ : 8 జనవరి (సా. 4.00 నుండి రా. 7.00), 9జనవరి (ఉ. 7.30నుండి మ.1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.00) వెల్‌కంహోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్ : 286.

గుంటూరు : 10 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్, ఫోన్ : 181.

నెల్లూరు : 11 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్, ఫోన్ : 100.

క్షణంకూడ ఆలస్యము కాకుండుటకు వీరు విమానంలో ప్రయాణంచేయుదురు.

పై కార్యక్రమము గురించుకొని వారి గొప్ప వైద్య సలహాలను పొందండి.

* గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * సరములదవుర్బల్యము *మూర్ఛ *ఉబ్బసము * జీర్ణాశయ వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * స్త్రీసంబంధ్యారులు ఇతర రకములైన అనేక నివారణలకు :

KALPA PHARMACY
NAVARATNA CHOWK
JULLUNDUR CITY
(EAST PUNJAB)
KP-NP-12

అమ్మకము

ఒకేయజమానివద్ద ఉంటూ మంచిస్థితిలోనున్న 1956 స్టుడిబేకర్‌కారు అమ్మబడును వివరాలకు పోస్ట్ 81620 23—B/6నుంగంబాకం హైరోడ్, క్రుద్రాన్—34,కు వ్రాయండి.

ట్రాన్సిస్టర్లు

రు 68 లకే ట్రాన్‌సిస్టర్లు, అన్ని జపాన్‌లో తయారు, పెద్ద రేడియోలకు ధ్వనించుటకు క్యాటలాగుకు వ్రాయండి. అవి తముగా పంపుతాము వివరములకు :
Post Box No 1578 (R) Delhi-6.




స్టేడియం రాఫిల్ - 1965

బ్రహ్మానందరెడ్డి స్టేడియంగ్రౌండ్స్, గుంటూరు.

ప్రెసిడెంట్, స్టేడియం కమిటి: శ్రీ వి. శ్రీనివాసాచారి, IAS, కలెక్టర్ & డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, గుంటూరు

సెక్రటరీ, స్టేడియం కమిటి: శ్రీ టాకూర్ లాల్ సెక్రటరీ, గుంటూరుమ్యునిసిపాలిటి, గుంటూరు,

గుంటూరులో సాంస్కృతిక కార్యక్రమాలనుమలకు ఆడిటోరియం-కమ్-థియేటర్ మరియు స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణమునకుగాను

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచే రాఫిల్ అనుమతించబడినది.

ఒక్క టిక్కెటు వెల ఒక రూపాయి మాత్రమే

జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వమునకు చెందిన గజిటెడ్ ఆఫీసర్లవద్ద టిక్కెట్లు లభ్యము కాగలవు.

| మొత్తం బహుమతుల సంఖ్య : 181 | బహుమతి మొత్తం రు1,00,000- (ఒక లక్ష రూపాయలు) |
|---|---|

| బహుమతుల సంఖ్య | | | బహుమతి మొత్తం |
|---|---|---|---|
| మొదటి బహుమతి | ఒకటి | రు | 25,000/- |
| రెండవ ,, | ఒకటి | | 15,000/- |
| మూడవ ,, | ఒకటి | | 10,000/- |
| నాల్గవ ,, | ఒకటి | | 5,000/- |
| ఐదవ ,, | రెండు | బక్కొక్కటి | 2,500/- |
| ఆరవ ,, | పది | ,, | 1,000/- |
| ఏడవ ,, | పదిహేను | ,, | 500/- |
| ఎనిమిదవ ,, | డుూబై | ,, | 250/- |
| తొమ్మిదవ ,, | వంద | ,, | 100/- |

రాఫిల్ తేదీలు

అమ్మకము ముగింపు తేదీ: 1-12-65 నుండి 31-3-66 వరకు పొడిగించబడినవి
డ్రా తేదీ: 26-1-66 నుండి 30-4-66 వరకు పొడిగించబడినవి

తక్కువ ఖర్చులో ఎక్కువ బహుమతులు :
'అదృష్టానికి అనేక అవకాశాలు'

వివరములకు సంప్రదించండి: ఆనరరీ సెక్రటరీ
(పి. ఎ—టు—కలెక్టర్) రాఫిల్ సబ్ కమిటి కలెక్టరేట్ గుంటూరు.

ఎం. చంద్రశేఖరరావు.
ఆనరరీ సెక్రటరి, రాఫిల్ సబ్ కమ

## గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. పౌషమాసం శు॥ తదియ 1965 సం. డిశంబరు 25 శనివారం శు॥ తదియ: పూర్తి: ఉ. 8: 56. వర్జ్యం: రా. 11—26 మొదలు 1—16 వరకు.

1965 సం. డిశంబరు 26 ఆదివారం ఆది॥ తదియ: ఉ. 8—56, శేషం: రా. 9—53: వర్జ్యం: రా. 2—33 మొదలు 4—11 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన వనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(సుభాషితము)

శ్రీ విశ్వావసునామ సం. పౌషమాసం శు॥ తదియ
శనివారం

## వరదల నిరోధం

—:o:—

కేంద్ర ఇరిగేషన్ మంత్రిత్వ శాఖచే నియమింపబడిన ప్రవీణ సంఘంవారు ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల వెలాంప్రాంతాలలో వరదల నిరోధానికి అనేక పథకాలు సూచించారు. ఇవన్నీ ముఖ్యమైనవి, అవశ్యం అమలు జరపవలసినవే అయినా ఇందులో రాష్ట్రప్రభుత్వానికి తెలియని, ఎజలు వింత పథకం ఒక్కటికూడా లేదంటే అతిశయోక్తి కాదు. ఏటా ఈ రెండు జిల్లాలలో వాగులు వంకలు, మురుగు కాల్వలవల్ల ఎలాంటి భీభత్సంజరుగుతున్నదీ, ఎంతెంతమంట నష్టమువుతున్నదీ ఎరిగినదే. ఈ వరదలను అదుపులో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అనేక పథకాలు రూపొందించింది. అయితే ఈ రూపొందించిన పథకాలలో కొన్నిఏండ్లు పూండ్లు గడిచినా అమలులోకి రాలేదు; ఆరంభించిన మరికొన్ని సక్రమంగా అమలు జరగటంలేదు ఉదాహరణకు తూర్పుగోదావరిలో ఏలేరు రిజర్వాయర్ పథకం ఏనాడో తయారైంది; రైతులు అప్పురూపేణా పెట్టుబడి పెట్టడానికి కూడా ముందుకు వచ్చారు. కాని ఇంతమటుకు చేపట్టలేదు పశ్చిమగోదావరిలో తమ్మిలేరు పథకానికి శంకుస్థాపన అయినా, అట్టే ముందుకు సాగలేదు. కృష్ణాలో బుడమేటికి అత్యావసరమైన రిజర్వాయర్ పథకం వదలవేసి, డైవర్షన్ కాల్వ త్రవ్వడంవల్ల ఉపయోగం లేకుండా పోయింది; అలాగే ఉప్పుటేరు పథకం.దీనిపై పని ప్రారంభించి ఎన్నో ఏళ్లు గడిచినా ఫలితం శూన్యం గుంటూరుజిల్లాలో రొంపేరును కొంతమటుకు అదుపులోకి తెచ్చినా, నల్లమడ, తుంగభద్రవగైరా పెద్ద మురుగుకాల్వల వరద ప్రమాదం తప్పలేదు.

వరదల నిరోధానికి ఇంతకాలంగా ఇన్ని పథకాలు ప్రభుత్వ అలోచనలో వున్నా, నేటికీ అనేక పథకాలు ఆచరణదాటి ముందుకు సాగలేకపోయే, ధనాభావం ఒక కారణంగా చెబుతున్నప్పటికీ, ప్రధాన కారణం శ్రద్ధా లోపమనే అనాలి. ఈ అశ్రద్ధ బ్రిటిష్ హయాం నుంచీ అవిచ్ఛిన్నంగా వస్తోంది. కాకపోతే మూడు పంచవర్ష ప్రణాళికలు ముగించుకోగలిగి, వందల కోట్లతో భారీ ప్రాజెక్టులను నిర్మించుకుంటున్న మనకు, 10, 20 కోట్లతో వరద పథకాలు రూపొందించి అమలు జరపడం ఏమంత భారమైంది కాదు. కృష్ణాజిల్లాలో బుడమేటి అత్యావసరమైన రిజర్వాయర్ పథకం వదలవేసి, డైవర్షన్ కాల్వ త్రవ్వడంవల్ల ఉపయోగం లేకుండా పోయింది; అలాగే ఉప్పుటేరు పథకం.దీనిపై పని ప్రారంభించి ఎన్నో ఏళ్లు గడిచినా ఫలితం శూన్యం గుంటూరుజిల్లాలో రొంపేరును కొంతమటుకు అదుపులో కి తెచ్చినా, నల్లమడ, తుంగభద్రవగైరా పెద్ద మురుగుకాల్వల వరద ప్రమాదం తప్పలేదు.

వరదల నిరోధానికి ఇంతకాలంగా ఇన్ని పథకాలు ప్రభుత్వ అలోచనలో వున్నా, నేటికీ అనేక పథకాలు ఆచరణదాటి ముందుకు సాగలేకపోయే, ధనాభావం ఒక కారణంగా చెబుతున్నప్పటికీ, ప్రధాన కారణం శ్రద్ధా లోపమనే అనాలి. ఈ అశ్రద్ధ బ్రిటిష్ హయాం నుంచీ అవిచ్ఛిన్నంగా వస్తోంది. కాకపోతే మూడు పంచవర్ష ప్రణాళికలు ముగించుకోగలిగి, వందల కోట్లతో భారీ ప్రాజెక్టులను నిర్మించుకుంటున్న మనకు, 10, 20 కోట్లతో వరద

పథకాలు రూపొందించి అమలు జరపడం ఏమంత భారమైంది కాదు. వరదలు వచ్చినప్పుడల్లా హడావిడిగా ఆ కార్యక్రమాన్ని గురించి ఆలోచించడం, వరదలు తీయిగానే ఆ ఆలోచన వెనుకకు నెట్టడం పరిపాటి అయిపోయింది. ఇప్పుడు ఈ ప్రవీణ సంఘం వారి సిఫార్సులనైనా శ్రద్ధతో, పట్టుదలతో అమలు జరిపితే చాలా మటుకు వరదల జాడ ఇకలేకుండా పోవచ్చు.

ఈ పథకాలను అమలు జరపడం ఏమంత భారమైనట్లు కూడా తోచదు. కృష్ణాజిల్లాలో కొల్లేరు పథకానికి 15 కోట్లు సహా మొత్తం గుంటూరు జిల్లాలకు 20 కోట్లు పట్టవచ్చు. ఇదంతా ఒక్క ఏడాది చేయాల్సిన పనికాదు; చేయాలనుకున్నా సాధ్యం కాకపోవచ్చు. అందుకే ప్రవీణ సంఘం వారు ఎనిమిది వారి కార్యక్రమం సూచించి, దానికి ముందు ప్రాధాన్యం ఇవ్వాలో కూడా నిర్ణయించారు. అయితే ఇందులో కృష్ణా జిల్లాకు సంబంధించి ఉప్పుటేరు పథకానికి ప్రథమ స్థానం ఇవ్వడం బాగున్నా, కొల్లేటి వరదకు ప్రధాన హేతువైన బుడమేటిపై రిజర్వాయర్ నిర్మాణానికి తృతీయ స్థానం ఇవ్వడం వల్ల అనుకొన్న లక్ష్యం నెరవేరక పోవచ్చు. తమ వీలును బట్టి ఈ ప్రాధాన్యక్రమాన్ని మార్చుకుంటూ, వివిధ పథకాలపై వెంటనే ఏ ప్రారంభించడం అవసరం. ఇది కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రవీణుల సంఘమే గాబట్టి ఈ పథకాలకియ్యే డబ్బును, కేంద్రం ఎలాంటి సంకోచాలు లేకుండా ఇస్తుందని ఆశించవచ్చు.

రోతే,ప్రవీణసంఘంవారుచేసిన వాటిలో మరొక ముఖ్యమైన సూచన మురుగు కాల్వల మరమ్మతులకు, నిర్వహణకు రైతులపై ప్రత్యేకం డైయినేజి సెస్సు వేయాలన్నది. ఈ సూచన తమ ఆలోచనకు అనుగుణంగా ఉండటం బట్టి ప్రభుత్వానికి సమ్మతమే కావచ్చు. కాని భూమి మీద కిట్టే పన్నులో రెండు, మూడు రెట్లు కూడా పెరిగిన నీటి తీర్వ క్రిందనే ఎంతో జెల్లిస్తున్న రైతులు ఎంత మటుకు హర్షిస్తారో తెలియదు. కనుక ఈ విషయంలో ఇదివరకే తయారు చేసి పెట్టిన శాసనాన్ని అమలు జరిపే ముందు ప్రభుత్వం ఇంకా కొంత ఆలోచించడం అవసరం.

—:o:—

## ప్రాణాన్ని లెక్కచేయక రైలును రక్షించిన ఫైర్‌మన్

మరణానంతర అశోకచక్ర ప్రదానం

న్యూఢిల్లీ, డిసెంబరు 23 : ఇటీవల పూర్వ మధ్యరైల్వే పరిధిలో జరిగిన ఒక గూడ్సుబండి ప్రమాదాన్ని అరికట్టడానికి తన ప్రాణాలను త్యాగం చేసిన ఫైర్‌మన్ రైల్వే ఫైర్‌మన్ శ్రీ మహేందర్‌లాల్‌కు అశోకచక్ర మెడల్ ప్రదానం చేశారు.

ఉత్తర రైల్వేలోని అమృతసర్ జంక్షన్ నుంచి ఎలాహాబాద్ గూడ్సుబండి సెప్టెంబరు 13వ తేదీన పిర్పైంటి స్టేషన్ దాటాక బ్రేకులు జారిపోయి, అదుపులేకుండా దౌడు తీయడం మొదలైంది. ఆ సమయంలో ఆ గూడ్సులైన్ ఇంజను ఫైర్‌మన్ తన ప్రాణాలు లెక్కచేయక తక్కువ నిర్వహణలోనున్న వాగ్దాను నిలిపిన వాటితో వేసివేశాడు. అప్పుడు ఆయనను సమీపంలో చూచినవారు, ఆ సమయంలో ఆయన మరణించాడు.

ఏసుక్రీస్తు అవతారము

ఘనత వహించిన థియోఫిలా, ఆరంభము నుండి కన్నులారచూచి వాక్య సేవకులైన వారు మనకు అప్పగించిన ప్రకారము మన మధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి విపులముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీవు ఉపదేశింపబడిన సంగతులు సత్యమనుగా జరిగినవని నీవు తెలిసికొనుటకై వాటి నన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొన్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని.

యూదైయ దేశపు రాజైన హేరోదు దినములలో అబీయా తరగతితోనున్న జెకర్యా అను ఒక యాజకు డుండెను. అతని భార్య అహరోను కుమార్తెలలో ఒకతె. ఆమె పేరు ఎలిసబెతు. వీరిద్దరు ప్రభువుయొక్క సకల నైపుణ్యములు చొప్పునను వ్యవహారముల చొప్పునను నిరపరాధులుగా నడుచుకొనుచు దేవుని దృష్టికి నీతిమంతులై యుండిరి. ఎలిసబెతు గొడ్డై నందున వారికి పిల్లలు లేకపోయిరి. మరియువారిద్దరు బహుకాలము గడచిన వృద్ధులైరి.

జెకర్యా తన తరగతి క్రమము చొప్పున దేవుని యెదుట యాజక ధర్మము జరిగించుచుండగా, యాజక మర్యాద చొప్పున ప్రభువు అందయిములోకి వెళ్లి ధూపము వేయుటకు అతనికి వంతు వచ్చెను. ధూప సమయమందు ప్రజల సమూహమంతయు వెలుపట ప్రార్థన చేయుచుండగా ప్రభువు దూప దూపవేదిక కుడివైపున నిలిచి అతనికి కనబడగా జెకర్యా అదానిని చూచి తొందరపడి భయపడినవాడాయెను. అప్పుడా దూత అతనితో జెకర్యా భయపడకుము. నీ ప్రార్థన వినబడినది. నీ భార్యయైన ఎలిసబెతు నీకు కుమారుని కనును, అతనికి యోహాను అని పేరు పెట్టుదువు. అతడు ప్రభువు దృష్టికి గొప్పవాడై ద్రాక్షారసమైనను మద్యమైనను త్రాగక, తన తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొనువాడై, ఇశ్రాయేలీయులలో అనేకులను ప్రభువైన వారి దేవుని వైపుకు త్రిప్పును. మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, లవిదేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు అయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలియా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును గనుక నీవు వంతోషమును మహా ఆనందమును కలుగును. అతడు పుట్టినందుకు అనేకులు సంతోషింతురనెను. జెకర్యా—యిది నాకేలాగు తెలియును? నేను ముసలివాడను. నా భార్యకు బహుకాలము గడిచినదని ఆ దూతతో చెప్పగా దూత—నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును. నీతో మాటలాడుటకును ఈ సువర్తమానము నీకు తెలుపుటకును పంపబడితిని. మరియు నా మాటలు వాటి కాలమందు నెరవేరును. నీవు వాటిని నమ్మలేదు గనుక ఈ సంగతులు జరుగు దినమువరకు నీవు మాటలాడలేక మౌనినై యుండువని అతనితో చెప్పెను. ప్రజలు జెకర్యాకొరకు కనిపెట్టుచుండి, గర్భాలయమునందు అతడు ఆలస్యము చేసినందుకు ఆశ్చర్యపడిరి. అతడు వెలుపలికి వచ్చినప్పుడు వారితో మాటలాడలేక పోయినందున, గర్భాలయములో అతనికి దర్శనము కలిగినదని వారు గ్రహించిరి. అప్పుడతడు, వారికి సంజ్ఞలు చేయుచు మూగవాడై యుండెను. అతడు సేవచేయు దినములు సంపూర్ణమైనప్పుడు తన యింటికి వెళ్లెను.

ఆ దినములైనపిమ్మట అతని భార్య ఎలిసబెతు గర్భవతియై—మనుష్యులలో నాకుండిన అవమానమును పరిహరించుటకు నన్ను కటాక్షించిన దినములలో ప్రభువు ఈలాగు నా చేసెనుకదా అనుచు ఐదు నెలలు ఇతరుల కంట బడకుండెను.

ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత గలిలైయలోని నజరేతను పురిలో దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యకయొద్దకు దేవునిచేత పంపబడెను. ఆ కన్యపేరు మరియ. ఆ దూత లోపలికివచ్చి ఆమెను చూచి—దయాప్రాప్తురాలా నీకు శుభము; ప్రభువు నీకు తోడై యున్నాడని చెప్పెను. ఆమె ఆ మాటకు బహుగా లోనుడై—ఈ శుభ వచన మేమిటో అని ఆలోచించుకొనుచుండగా దూత—మరియా, భయపడకుము. దేవునివలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అని పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై పరాత్పరుని కుమారుడనబడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును. ఆయన రాజ్యము అంతము లేనిదై యుండునని ఆమెతో చెప్పెను. అందుకు మరియ—నేను పురుషుని ఎరుగని దానే. యిదేలాగు జరుగునని దూతతో అనగా, దూత పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును. పరాత్పరుని శక్తి నిన్ను కమ్ముకొనును. గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును. మరియు నీ బంధువురాలు ఎలిసబెతు కూడ తన వృద్ధాప్యమందు ఒక కుమారుని గర్భము ధరించి యున్నది. గొడ్రాలనబడిన ఆమెకు ఇది ఆరవమాసము. దేవుడు చెప్పిన యేమాటయైనను నిరర్థకము కానేరదని ఆమెతో చెప్పెను. అందుకు మరియ—ఇదిగో ప్రభువు దాసురాలను. నీ మాట చొప్పున నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమె యొద్దనుండి వెళ్లెను.

ఆ దినములయందు మరియ లేచి యూదా ప్రదేశములోని కొండసీమలోనున్న ఒక పురికి త్వరగావెళ్లి జెకర్యా యింటిలో ప్రవేశించి ఎలిసబెతుకు వందనము చేసెను. ఎలిసబెతు మరియయొక్క వందన వచనము వినగానే ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను. అంతట ఎలిసబెతు పరిశుద్ధాత్మతో నిండుకొనుచై బిగ్గరగా ఇట్లనెను.—

"స్త్రీలలో నీవు ఆశీర్వదింపబడిన దానవు. నీ గర్భఫలమును ఆశీర్వదింపబడును.

నా ప్రభువు తల్లి నాయొద్దకు వచ్చుట నా కేలాగు ప్రాప్తించెను?

ఇదిగో నీ శుభ వచనము నా చెవిని పడగనే నా గర్భములోని శిశువు ఆనందముతో గంతులు వేసెను."

ప్రభువు ఆమెకు తెలియజేయించిన మాటలు సిద్ధించును గనుక నమ్మిన ఆమె ధన్యురాలనెను.

అప్పుడు మరియ యిట్లనెను :

నా ప్రాణము ప్రభువును ఘనపరచు చున్నది. ఆయన తన దాసురాలి దీనస్థితిని కటాక్షించెను. నా ఆత్మ నా రక్షకుడైన దేవుని యందు లనందించెను. సర్వ శక్తిమంతుడు నాకు గొప్ప కార్యములు చేసెను. గనుక ఇది మొదలుకొని అన్ని తరములవారు నన్ను ధన్యురాలని యందురు.

ఆయన నామము పరిశుద్ధము.

ఆయనకు భయపడువారిమీద ఆయన కనికరము తరతరములకు కుండును.

ఆయన తన బాహువుతో పరాక్రమము చూపెను. వారి హృదయముల అలోచన విషయమై గర్విష్టులను చెదరగొట్టెను.

సింహాసనములుండి బలవంతులను పడద్రోసి దీనులను నెక్కించెను.

ఆకలిగొనినవారిని మంచి పదార్థములతో సంతృప్తిపరచి ధనవంతులను వట్టి చేతులతో పంపివేసెను.

అబ్రాహామునకును అతని సంతానమునకును యుగాంతమువరకు తన కనికరము చూప జ్ఞాపకము చేసికొందునని మన పితరులతో సెలవిచ్చినట్టు ఆయన తన సేవకుడైన ఇశ్రాయేలుకు సహాయము చేసెను.

అంతట మరియ ఇంచుమించు మూడు నెలలు ఆమెతో కూడ ఉండి పిమ్మట తన యింటికి తిరిగి వెళ్లెను.

ప్రసవకాలము వచ్చినప్పుడు ఎలిసబెతు కుమారుని కనెను. అప్పుడు ప్రభువు ఆమెమీద మహా కనికరముంచెనని ఆమె పొరుగువారును బంధువులును విని, ఆమెతోకూడ సంతోషించిరి. ఎనిమిదవదినమున వారు ఆ శిశువుకు సున్నతి చేయవచ్చి, తండ్రి పేరుపెట్టి జెకర్యా అను పేరు వానికి పెట్టబోవుచుండగా, తల్లి—అలాగుండద్దు, వానికి యోహాను పేరు పెట్టవలెనని చెప్పెను. అందుకు వారు—నీ బంధువులలో ఆ పేరుగల వాడెవడును లేడే అని ఆమెతో చెప్పి, వానికి ఏ పేరు పెట్టగోరుచున్నావని వాని తండ్రికి సంజ్ఞలు చేసి అడిగిరి. అతడు వ్రాతపలకె తెమ్మని—వాని పేరు యోహాను వ్రాసెను. అందుకు వారందరు ఆశ్చర్యపడిరి. వెంటనే అతని నోరు తెరవబడి, నాలుక పడిరి, అతడు దేవుని స్తుతించుచు మాటలాడసాగెను. అందునుబట్టి వారి చుట్టు పట్ల కావురమున్న వారి కందరికిని భయము కలిగెను. ఆ సంగతులన్నియు యూదైయ కొండసీమలయందంతట ప్రచారమాయెను. ప్రభువు హస్తము అతనికి తోడై యుండెను. గనుక ఆ సంగతులనుగూర్చి విని వారందరును—ఈ బిడ్డ యేలాటి వాడగునో అని వాటిని మనస్సులో ఉంచుకొనిరి.

మరియు అతని తండ్రి జెకర్యా పరిశుద్ధాత్మపూర్ణుడై యిట్లు ప్రవచించెను:

ప్రభువైన ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడుగాక. ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి వారికి విమోచన కలుగజేసెను.

తన సేవకుడైన దావీదు వంశమునందు మనకొరకు రక్షణ శృంగమును, అనగా మన శత్రువులందరి చేతనుండియు మనలనుంచి ద్వేషించు వారందరి చేతనుండియు తప్పించి రక్షణ కలుగజేసెను.

దీనిగూర్చి ఆయన ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పరికించెను.

ఆయన మన పితరులను కరుణించుటకును తన పరిశుద్ధ నిబంధనను, అనగా మన తండ్రియైన అబ్రాహాముతో తాను చేసిన ప్రమాణమును జ్ఞాపకము చేసికొనుటకును మనము శత్రువుల చేతనుండి విడిపింపబడి, మన జీవిత కాలమంతయు నిర్భయులమై ఆయన పవిత్రత పరిశుద్ధముగాను నీతిగాను ఆయనను సేవించునని అనుగ్రహించుటకును ఈ రక్షణ కలుగజేసెను.

మరియు నీ శిశువా, నీవు సర్వోన్నతుని ప్రవక్త పిలవబడుదువు. మన దేవుని మహా వాత్సల్యమునుబట్టి వారి పాపములను క్షమించుటవలన తన ప్రజలకు రక్షణ జ్ఞానము ఆయన అనుగ్రహించునట్లు ఆయన మార్గము ప్రభువైన క్రీస్తు. దాని రీతి మీ కాన వాలు. బక శిశువు పొత్తిగుడ్డలతో చుట్టబడి యొక తొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరని వారితో చెప్పెను. వెంటనే పరలోక సైన్య సమూహము ఆ దూతతో కూడనుండి సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టమైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగుగాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను.

ఆ దూతలు తమ యొద్దనుండి పరలోకమునకు వెళ్లిన తరువాత ఆ గొర్రెల కాపరులు—జరిగిన యీ కార్యమును ప్రభువు మనకు తెలియజేయుచియున్నాడు. మనము బేత్లెహేమునకు వెళ్లి చూతము రండని యొకనితో నొకడు చెప్పుకొని త్వరగా వెళ్లి, మరియను, యోసేపును, తొట్టిలో పండుకొనియున్న శిశువును చూచిరి. వారు చూచి యీ శిశువును గూర్చి తమతో చెప్పబడిన మాటలు ప్రచారము చేసిరి. గొర్రెల కాపరులు తమతో చెప్పిన సంగతులను గూర్చి విన్నవారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి. అందుకే మరియు ఆ మాటలన్నియును తన హృదయములో తలపోసికొనుచు భద్రపరచి చేసికొనెను. అంతట ఆ గొర్రెల కాపరులు తమతో చెప్పబడినట్టుగా తాము విన్న వాటిని, కన్నవాటినన్నిటినిగూర్చి దేవుని మహిమ పరచుచు స్తోత్రము చేయుచు తిరిగి వెళ్లిరి.

ఆ శిశువుకు సున్నతి చేయవలసిన యెనిమిదవ దినము వచ్చినప్పుడు, గర్భమందాయన పడకకుముందు దేవదూతచేత పెట్టబడిన ఏసు అను పేరు వారు ఆయనకు పెట్టిరి.

(ఏసు శబ్దమునకు రక్షకుడని అర్థము)

ఘోషే ధర్మశాస్త్రము చొప్పున వారు తమ్మునశుద్ధిచేసికొనుదినమును గడచినప్పుడు—ప్రతి తొలి చూలు మగపిల్లవాడు ప్రభువుకు ప్రతిష్ఠ చేయబడవలెను—

—అని ప్రభువు ధర్మశాస్త్రమందు వ్రాయబడినట్టు ఆయనను ప్రభువుకు ప్రతిష్ఠించుటకును, ప్రభువు ధర్మశాస్త్రమందు చెప్పబడినట్టు గువ్వల జతనైనను రెండు పావురపు పిల్లలనైనను బలిగా సమర్పించుటకును, వారు ఆయనను యెరూషలేమునకు తీసికొనివచ్చిరి. యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. అతడు నీతిమంతుడును, భక్తిపరుడునునై యుండి, ఇశ్రాయేలుయొక్క ఆదరణకొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను. అతను ప్రభువుయొక్క క్రీస్తుని చూడక మునుపు మరణము పొందనని అతనికి పరిశుద్ధాత్మచేత బయలు పరచబడి యుండెను. ఆత్మవశుడై అతడు దేవాలయములోనికి వచ్చెను. అంతట ధర్మశాస్త్ర పద్ధతి చొప్పున ఆయన విషయమై జరిగించుటకు తలిదండ్రులు ఆయనను దేవాలయములోకి తీసికొని వచ్చినప్పుడు అతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు ఇట్లనెను—

నాథా! యిప్పుడు నీ మాట చొప్పున నీవు సెలవిచ్చినట్లుగా నీ దాసుని పోనిచ్చుచున్నావు.

అన్య జనులకు నిన్ను బయలు పరచుటకును వెలుగు గాను, నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను నీవు సకల ప్రజల యెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని.

యోసేపును, ఆయన తల్లియు ఆయనను గూర్చి చెప్పబడిన మాటలను విని ఆశ్చర్యపడిరి. సుమెయోను వారిని దీవించి—ఇదిగో అనేక వ్యక్తులు పతనమగుటకును, ఇశ్రాయేలులో అనేకులు పైకి లేచుటకును తిరిగి చేయుటకు నియమింపబడినవాడై గురుతుగా శిశువు నియమింపబడియున్నాడు. మరియు నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోవును అని ఆయన తల్లియైన మరియతో చెప్పెను. మరియు ఆషేరు గోత్రమువారును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్త్రి యుండెను. ఆమె కన్యాత్వపు మొదటి ఏడేండ్లు పెనిమిటితో సంసారమునకై బహుకాలము గడచి నదై, యనుబది నాలుగు సంవత్సరముల విధవరాలై యుండి, దేవాలయము విడువక ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్లు సేవచేయుచుండెను. ఆమె కూడ ఆ గడియలోనే లోనికి వచ్చి దేవుని కొనియాడి, యెరూషలేములో విమోచనకొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయనను గూర్చి మాటలాడుచుండెనుగదా అట వారు ప్రభువు ధర్మశాస్త్రము చొప్పున సమస్తము ముగించి నజరేతు పురిలోనికి తమ పురికి తిరిగి వెళ్లిరి.

[ప్రపైలు సొసైటీ ఆఫ్ ఇండియా అండ్ సిలోన్ (ప్రచురణ)వారు కోరగా, సంపాదకుడు ప్రకటించిన "బాలా బహుమతి" నందు యీ వ్యాసానికి ప్రథమ బహుమతి లభించింది]



## ** దినఫలం **

నూతన వ్యవహారాలు: డిసెంబరు 25 శనివారం— పంచమి. 26 ఆదివారం ఉదయం గం. 8.36 వరకు తిథి పంచమి. తరువాత పంచమి కాదు. నక్షత్రం పంచమి.

ప్రయాణాలకు: డిసెంబరు 25 శనివారం తిథి పంచమి.సాయంత్రం గం. 7.00 వరకు నక్షత్రం సామాన్యం. (రాక్షసయోగం పంచమి కాదు)తరువాతపంచమి(స్థిరయోగం సామాన్యం) 26 ఆదివారం— ఉదయం గం. 8.36 వరకు తిథి పంచమి. తరువాత పంచమి కాదు. నక్షత్రం పంచమి. (గదాయోగం పంచమి కాదు).

(ప్రక్షణమును, దురుమహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: డిసెంబరు 25: ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా మరి కొన్ని వ్యవహారాల్లో చాలా శ్రమ పొందవలసి వస్తుంది. ఆదాయం మామూలుగానే ఉన్నా, రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన లాభించవలసిన వ్యవహారాలు కూడా వదులుకోవలసి వస్తుంది. వృత్తిరీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగంలో యితరులు చేసిన పొరబాట్లకు కూడా మీరే బాధ్యత వహించవలసి వస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు వస్తాయి. విద్యార్థులు చాలా శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

### 25-12-1965 శనివారం

శక సం. 1887 పౌషమాసం 4:

**మేషం**

ఆదాయం మాట ఎలాగ ఉన్నా అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

**వృషభం**

దినచర్యకంటే యీ దినం బాగా ఉంటుంది. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. కృత్తిక నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

**మిథునం**

వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సాహసములో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు ఆర్ద్ర నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**కర్కాటకం**

రావలసిన డబ్బు సరుయానికి అందక పోవడంవలన యిబ్బంది కలుగుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. పినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అర్ధపా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

**సింహం**

వృత్తి వ్యాపారాల్లో మరితోడు వాణిజ్యతి వాదాలకు దిగడం మంచిది కాదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. పిలాస నష్టపులు కొంటారు. పుభా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

**కన్య**

అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో ఏర్పడిన ఆటంకాలు తొలగిపోతాయి. స్థిరాస్తి వ్యవహారాలు మాత్రం బాగా ఉండవు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఉత్తర నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

**తుల**

వృత్తివ్యాపారాల్లో చాలా శ్రమమీద స్వల్పాభివృద్ధి సాధించగలరు. దానవలసిన డబ్బు మీద ఆధారపడి యుండకుండా జాగ్రత్తలు చేయడం తగదు. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. స్వాతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**వృశ్చికం**

వృత్తిలో నూతన విషయాలను తెలుసుకొంటారు. సాహసములోకూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. సమయానికి మిత్రుల సహాయం లభిస్తుంది. జ్యేష్ఠానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

**ధనుస్సు**

సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రావడంవలన అన్ని వ్యవహారాలు నిరాటంకంగా నెరవేరుతాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. ప్రయాణాలు ఫలించవు. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

**మకరం**

ఇదివరకు మీకు అందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. విదేశ కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**కుంభం**

డబ్బు యిచ్చిపుచ్చుకోవడాల్లో చికాకులు వస్తాయి. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిది కాదు. పుణ్య కార్యాలు చేస్తారు. శతభిషా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**మీనం**

సాహసములో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. బంధు మిత్రులను కలుసుకొంటారు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

— మహేష్

## లేఖలు

### ధాన్యం లెవీ బాధలు

అయ్యా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుత సంవత్సరం అపార ధాన్యం ప్రొక్యూర్‌మెంటు లెవీ విధానం పెట్టినది. కాని ఇది ఎవరు ఎలా అమలు జరుపాలి అనే విషయం లేకుండా అధికారుల యిష్ట ప్రకారం అమలు జరుపుచున్నారు. యీరకరం 2 యికరాలలోపు గల రైతులు మొదలు పంట చేతికిరాగానే వారికి కావలసిన ధాన్యం ఎంచుమించు పుంచుకొని మిల్లులవార్కి అమ్ముచున్నారు. వ్యవసాయ కూలీలు కూడా ఏ భూస్వామివద్దనో నాకలి వుండి వ్యంత వాడకమునకు ధాన్యం తెచ్చుకొని చిన్న మిల్లులలో మరపట్టించుకొని వెళ్లుట జరుగుచున్నవి. కాని ప

# ఎరువులఫ్యాక్టరీలకుకావలసిన యంత్ర పరికరాల ఉత్పత్తి

## స్వదేశంలోనే పెంపొందించాలని ఢిల్లీగోష్ఠిసిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:

ఎరువుల కర్మాగారాల కోసం దిగుమతి చేసుకొనే పరికరాల శాతాన్ని తగ్గించేందుకై "హైప్రెషర్ వెజల్స్" "కంప్రెషర్లు" ఉత్పత్తి పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎరువుల ఉత్పత్తిపై ఇక్కడ జరిగిన గోష్ఠిలో ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.

400 మంది భారతీయులు, 20 మంది విదేశీ నిపుణులు పాల్గొన్న ఈ గోష్ఠి నేడిక్కడ ముగిసింది. ఎరువుల ఉత్పత్తి అవసరమైన పరికరాలు, యంత్రాల నిర్మాణంలో దేశం సాధించిన ప్రగతిని గురించి ఈ గోష్ఠి సమీక్షించింది. ప్రస్తుతం 40 శాతం దిగుమతి అయిన పరికరాలతో దేశంలో ఎరువుల పరిశ్రమ సాగుతున్నది.

"హైప్రెషర్ వెజల్స్" "కంప్రెషర్లు" తయారీ పథకాలు అమలు జరిపినపుడే దిగుమతి చేసుకునే పరికరాల పరిమాణం తగ్గగలదన్న అభిప్రాయం ఈ గోష్ఠిలో వ్యక్తం చేయడం జరిగింది.

దేశంలో ఎరువుల పరిశ్రమ పెద్దఎత్తున విస్తరించనున్నందున, ఎరువుల కర్మాగారాల నిర్మాణానికై, పాంకేతిక సిబ్బందికి తగుశిక్షణ నివ్వడం అవసరమని భావించారు. అవసరమైన పాంకేతిక అంగబలాన్ని సమకూర్చేందుకై ప్రస్తుతం ఎరువుల ఫ్యాక్టరీలలో పెక్కుమందికి శిక్షణ నివ్వాలని పరిశ్రమలను కోరడం జరిగింది.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో అమలులోవున్న అధునాతన పద్ధతులు, కొత్త ముడిసరుకు వినియోగం, పరిశ్రమలో కొత్త ఉత్పత్తుల తయారీని ఈ గోష్ఠి ఎరువుల పారిశ్రామికులదృష్టికి తీసుకొనివస్తూ, — రైతుకు చౌకగా ఎరువులు లభ్యమయేటట్టు చేయడానికి వీలుగా అటువంటి పద్ధతులను భారత్‌లో కూడా ప్రోత్సహించాలని సూచించింది

1971 నాటికి 24 లక్షల టన్నుల నత్రజని ఎరువుల ఉత్పత్తి లక్ష్యసాధనకు అవసరమైన ముడిసరుకు దేశంలో అభ్యమయినప్పటికీ, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోవలె ఎరువుల ఉత్పత్తికి నాఫ్తాపాడుకం పెరుగుతున్నది ఇదేవిధంగా బొగ్గు ఆధారంగా కూడా ఎరువుల కర్మాగారాలు నిర్మించవచ్చు.

నత్రజని ఎరువులధర తగ్గించేందుకై, అమోనియా ఎక్కువ ఉత్పత్తిచేసే కర్మాగారాలు వెంకట్టడం అవసరమని ఈ గోష్ఠి అభిప్రాయపడింది

### అమెరికన్ నిపుణుల సూచన

వ్యవసాయ కార్యక్రమాలలో భారత ప్రభుత్వం, అమెరికా ప్రభుత్వం ఆర్థిక, పాంకేతిక సహాయం మితం కావాలని ఈ గోష్ఠిలో పాల్గొన్న అమెరికన్ నిపుణులు సూచించారు. ఈ వ్యవసాయ కార్యక్రమాలలో ఎరువుల, విత్తనాల, క్రిమిసంహారక అవుషధాల ఉత్పత్తి ఎరువుల పంపిణీ, ఎరువుల వినియోగానికి సంబంధించిన పథకాలు చేరివుండాలి.

—:o:—

# దూరప్రాంతాలకు ఆర్.టి.సి. బస్సులు

## అనంతపురం ఆదోని చిత్తూరు డిపోల నుంచి ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 21 : ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ వారు ఈ నెల 10వ తేదీ నుంచి అనంతపురం, ఆదోని, చిత్తూరు డిపోల నుంచి అదనంగా దూర ప్రాంతం బస్సు సర్వీసులను నిర్వహిస్తున్నారు.

చిత్తూరు నుంచి శ్రీశైలం వెళ్లే బస్సు కడప, నంద్యాల, డోన్లపై మీదుగా వెడుతుంది. చిత్తూరులో ఉదయం 6.30 గంటలకు బయలుదేరే బస్సు రాత్రి 7 గంటలకు శ్రీశైలం చేరుతుంది. అదే విధంగా శ్రీశైలంలో 6—30 గంటలకు బయలుదేరే బస్సు రాత్రి 7—30 గంటలకు చిత్తూరు చేరుతుంది.

తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరులు మీదుగా చిత్తూరు నుంచి విజయవాడకు పెద్దవాటికి ఒక్కొక్కరికి ఛార్జీ రూ 13—80 పైసలు నిర్ణయించారు. ఈ బస్సు రాత్రి 7 గంటలకు చిత్తూరులో బయలుదేరి మరునాడు ఉదయం 7. 40 గంటలకు విజయవాడ చేరుతుంది.

విజయవాడలో రాత్రి 7 గంటలకు బయలుదేరే బస్సు మరునాడు ఉదయం 7.40 గంటలకు చిత్తూరు చేరుతుంది. పయోజనులకు ఛార్జీ రూ 14లు.

రాయచోటి, మైదుకూరు మీదుగా చిత్తూరు నుంచి బద్వేలు వెళ్లే బస్సు మధ్యాహ్నం 2—30 గంటలకు చిత్తూరు నుంచి బయలుదేరుతుంది. రాత్రి 9 గంటలకు బద్వేలు చేరుతుంది. ఉదయం 5—15 గంటలకు బద్వేలులో బయలుదేరే బస్సు 11—45 గంటలకు చిత్తూరు చేరుతుంది. ఛార్జీ రూ 6—60 పైసలు.

చిత్తూరు— నంద్యాల మధ్య (రాయచోటి ఆళ్లగడ్డ మీదుగా) అనంతపురం—నెల్లూరుల మధ్య (సత్తి, యాడికి, మైదుకూరు, సంగం మీదుగా) ఆదోని— చిత్తూరుల మధ్య (ఆలూరు, గుంతకల్, అనంతపురం, మదనపల్లి మీదుగా) ఆదోని— హైదరాబాదుల మధ్య (ఆలూరు, కోడుమూరు, కర్నూలు, జడచర్ల మీదుగా) రెండు వైపులా బస్సులు ఏర్పాటు చేశారు.

# సాగర్జునసాగర్, శ్రీశైలంప్రాజెక్టులకు విదేశీద్రవ్య కొరత

## ఈనెల 28న ప్రాజెక్టు నిర్వాహక మండలుల సభలో పరిశీలన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23—నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాహక మండలుల సమావేశాలు డిసెంబరు 28 వ తేదీన నాగార్జునసాగర్‌లో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరుగుతాయి. అందులో ఈ రెండు ప్రాజెక్టుల కేర్పడిన విదేశీ మారక ద్రవ్య కొరత, యంత్ర విభాగాల కొరత గూర్చి పరిశీలిస్తారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు తలుపుల నిర్మాణానికి కావలసిన ఉక్కు, అవసరాన్ని గురించి పరిశీస్తారు. నాగార్జునసాగర్ దగ్గిర కొట్టుకు పోయినవంతెన స్థానే కొత్త వంతెన 40 లక్షలతో ఇప్పటి వంతెనకు కొంచెం దిగువవున్న ఒపిలివాగు సమీపంలో నిర్మించాలా అన్న విషయం గూడా వచ్చే సమావేశంలో నిర్ణయిస్తారు.

14 లక్షలతో శ్రీశైలం దగ్గిర ఒక విమానాశ్రయం నిర్మించే విషయం కూడా ఒక తీర్మానం చేస్తారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఒకకోటిన్నర రూపాయల దాకా విదేశీ మారక ద్రవ్యం సమకూర్చే విషయం కూడా పరిశీలిస్తారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పుడు కావర్ డాముకు అవసరమైన మట్టి త్రవ్వయంత్రాలు 35 లక్షల విలువగల వి రష్యా నుంచి వచ్చాయి.

నాగార్జునసాగర్ క్రింద ఆయకట్టు అభివృద్ధి చేసే మార్గాలు పరిశీలించడానికి ప్రణాళిక పంపు సభ్యుడు శ్రీ వి. కె. ఆర్. వి. రావు 29, 30 తేదీలలో ఆయకట్టు ప్రాంతాల్లో పర్యటిస్తారు. అదే తేదీల్లో ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కూడా ఆ ప్రాంతాల్లో పర్యటిస్తారు. వాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద పని, బొప్ప, ప్రత్తి ముప్పగు పంటలు పండించడానికి జరుగుతున్న పరిశోధనలు కూడా పరిశీలిస్తారు.



భారత్‌లో జెకోస్లొవేకియా నూతన రాయబారి శ్రీ జారస్లావ్ కహావుట్ యీనెల 18 న న్యూఢిల్లీలో రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌కు అధికారపత్రాలకు సమర్పిస్తున్న దృశ్యం.

# తాష్కెంట్ చర్చల ఏర్పాటుపై రష్యా ఆసక్తి

## బ్రిటన్ హరం

లండన్, డిసెంబర్ 22: జనవరి 4 వ తేదీన భారతప్రధాని శ్రీ శాస్త్రిజీ, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌కు మధ్య తాష్కెంట్‌లో చర్చలు ఏర్పాటు చేయటం కోసం రష్యా తీసుకున్న శ్రద్ధను బ్రిటన్ హర్షిస్తున్నదని నేడు లార్డ్స్ సభలో కామన్వెల్త్ ప్రధానమంత్రి శ్రీ బాటంలే అన్నారు.

సేవల ఉపసంహరణపై భారత్, పాకిస్తాన్ దేశాలు ఒక అంగీకారానికి వచ్చినట్లయితే యిని ఒక పెద్ద ముందంజగా భావించవచ్చునని కన్సర్వేటివ్ సభ్యుడు శ్రీ జాన్‌టిన్నే ప్రారంభించిన చర్చకు సమాధానం చెబుతూ శ్రీ బాటంలే అన్నారు.

పోరాటం జరిగే సమయంలోనూ, అటు పిమ్మటనూ నౌకల రవాణా, వాణిజ్యం మొదలయినవాటి విషయం ఒక దేశానికి మరొక దేశం కలిగించుకొన్న నష్టాన్ని కొనసాగించకుండా భారత, పాక్ దేశాలు చర్య తీసుకోవాలని బ్రిటన్ కోరుతున్నదని తమ సమాధానంలో శ్రీ బాటంలే అన్నారు. రెండు దేశాలు కొంత నిగ్రహంతో వ్యవహరించగలిగితే ఉపఖండంలో శాంతిసాధన స్థానమకు వీలు కలుగుతుందని అని శ్రీ బాటంలే అన్నారు.

పిట్రో పోలిస్, (బ్రాజిల్), డిసెంబరు 22—నాలవలకు, వరదల ఉధృతానికి గురియై ఈ నగరంలో ఆరుగురు మృత్యులైనారు, వందలాది ప్రజలు నిర్వాసితులైనారు.

# భారత్ ఆహారపరిస్థితిపట్ల జాన్సన్ శ్రద్ధాసక్తులు

## —సుబ్రహ్మణ్యం సంతృప్తి

వాషింగ్టన్, డిసెంబర్ 23 :

భారత్ పట్ల అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చూపిన ఉత్సాహంవల్ల కలిగిన 'ఉత్తేజం'తో, దుర్భిక్ష పరిస్థితుల నెదుర్కొనటంలో భారత్‌కు అమెరికా అండగా నిలవగలదని ఆయన యిచ్చిన హామీవల్ల కలిగిన మనోస్థైర్యంతో, తాము స్వదేశానికి తిరిగి వెడుతున్నామని, భారతి ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న యిక్కడ పత్రికా విలేఖరుల విందులో ప్రసంగిస్తూ చెప్పారు.

అణ్వస్త్ర యుద్ధాన్ని, మరొకరకం యుద్ధాన్ని ఎదుర్కొనవద్దతిరోనే, ద్వైపంపై యుద్ధం సాగించాలని జాన్సన్ చెప్పారనీ, మధ్యలో ఎట్టి ప్రతిబంధకాలూ ఏర్పడకుండా, అమెరికా క్షేత్రాలనుంచి రేవులకు, అక్కడనుంచి భారతీయ రేవులకు, ఆ రేవుల నుంచి భారతీయుల కడుపులకు తిండి లభించేలాగా అన్నిభారతీయ గ్రామాలకు, పట్టణాలకు ఆహారధాన్యాలను లభించేయవలసి వున్నదని ఆయనఅన్నారనీ, శ్రీసుబ్రహ్మణ్యం అన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌తో ఆయన నిన్న గంటసేపు సంభాషించారు. భారత్ స్వల్ప దీర్ఘకాలిక ఆహార అవసరాలపై ఆయన అమెరికా అధికారులతో జరుపుతున్న సంభాషణలు ఇంతటితో ముగిశాయి.

అధికార ప్రకటన వెలువడటంగాని, ఏర్పాటు ఒప్పందంపై సంతకాలు జరగటంగాని జరగకపోయినప్పటికీ, భారత్‌కు అవసరమైనంత, పంపిణీ చేయగలిగినంతమేరకు అమెరికానుంచి ఆహార ధాన్యాలు లభించగలవనే హామీతోనే ఆయన ఢిల్లీ తిరిగి వెళుతున్నారు.

అయితే, తాము యిచ్చే ఆహార ధాన్యాలను వినియోగదారులకు సక్రమంగా రవాణా చేయగల శక్తి భారత్‌కు వున్నదా అన్న సంశయం అమెరికన్ అధికారులకు ఉన్నది. ఇతఃపూర్వమే కేటాయించబడిన 15 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను భారత్‌కు రవాణా చేసే పద్ధతి ఆధారంగా భారత్ రవాణా శక్తిని వారు అంచనా వేయగలుగుతారు.

భారత్‌కు ఆహార సహాయం విషయమై ప్రశ్న తీసుకుంటున్న అధ్యక్షులు జాన్సన్, వ్యవసాయ శాఖామంత్రి శ్రీఅర్విల్ ఫ్రీమన్, భారత్‌కు అవసరమైన సహాయమంతా చేయగలమని శ్రీ సుబ్రహ్మణ్యంకు హామీ యిస్తూ అయితే, ఇతర దేశాలనుంచి కూడా భారత్ సహాయం కోరాలని సూచించారు. కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్‌వంటి దేశాలను దృష్టిలో పెట్టుకుని జాన్సన్ అలా సూచించినట్లు విశ్వసించబడుతున్నది.

భారత్‌కు యిచ్చే సహాయం విషయంలో అమెరికా కాంగ్రెస్ పరోక్ష చర్య అవసరం. ఇటీవల భారత ఉపఖండం సందర్శించి వచ్చిన కాంగ్రెస్ ప్రతినిధులు, భారత్‌పై అనుకూలమైన అభిప్రాయాలతోనే తిరిగి వచ్చారు.

శ్రీ ఫ్రీమన్ కూడా త్వరలో భారత్ సందర్శించవచ్చు.

శ్రీ సుబ్రహ్మణ్యం యాత్ర ఫలప్రదమైనదనటంలో సందేహం లేదు. ఫిబ్రవరిలో శాస్త్రి, జాన్సన్‌ల మధ్య జరిగే సంభాషణల్లో, భారత్ ఆర్థికాభివృద్ధి దృష్ట్యా తప్ప, భారత్‌లో ఆహార సమస్య విషయం అంత ప్రాధాన్యం కలిగి వుండకపోవచ్చునని ఇక్కడ భావించబడుతున్నది.

—:o:—

# పాట్నావద్ద రైలుపైకి పట్టాతప్పిన వైనం

## ప్రాణనష్టంఏమీలేదని ప్రకటన: తూర్పు రైల్వేలో సంఘటన

పాట్నా, డిసెంబరు 23 : తూర్పు రైల్వే, సెయిన్ రైనులో, ఇక్కడకు తూర్పుగా 20 మైళ్ల దూరంలో ఉన్న భక్తియారిపూర్ జంక్షన్‌వద్ద ఈ వేళ ఉదయం తాతా—పాట్నా ఎక్స్‌ప్రెస్ రైలు బోగీ ఒకటి పట్టాలు తప్పి పడిపోయింది.

ప్రాణనష్టం ఏదీ సంభవించలేదని, రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగలేదని రైల్వేవర్గాలద్వారా తెలుస్తోంది.

ప్రమాదం సంభవించినదానికి కారణం గురించి దర్యాప్తు జరుగుతోందని ఈ వర్గాలు తెలియజేశాయి.

# 5వ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనలో ఆంధ్రకు అన్యాయం జరుగదు

## సంజీవరెడ్డి విస్పష్ట ప్రకటన

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, డిసెంబరు 23 : అయిదవ ఉక్కుకర్మాగారం స్థాపనలో ఆంధ్రకు ఎటువంటి అన్యాయం జరిగినప్పటికీ తాము సహించజాలమనీ, నివుణుల సంఘం సిఫారుకు వ్యతిరేకంగా ప్రభుత్వం నడుచుకొనజాలదని ప్రధానీ స్వయంగా ప్రకటించినపుడు యీక ఎటువంటి అనుమానానికి అస్కారం లేదని, కేంద్ర ఉక్కుగనులశాఖ మంత్రి నేడొక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ మహాసభకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షతవహించారు.

ఒక్క ఉక్కుకర్మాగారం విషయంలోనేగాక మరేయితర విషయంలోనయినా, ఆంధ్రకు అన్యాయం జరిగితే తాము చూస్తూ మిన్నకుండబోమని శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో అన్నారు. అయిదవ ఉక్కుకర్మాగారం ఏర్పాటు గురించి ఆయన ప్రస్తావించి, విదేశీ మారకం వాడకం తగ్గించేందుకుగాక, కొన్ని వస్తువులు భారత్‌లోనే తయారుచేయటానికి వీలున్నదేమో పరిశీలించవలసిందిగా నివుణులను తాము కోరామని అన్నారు.

ఈ వస్తువులు భారత్‌లోనే తయారు చేసుకొనవచ్చునని నివుణులు భావిస్తున్నారు. ఈ విషయాలను పరిశీలించి తుది నిర్ణయం చేయటానికి మరికొంతకాలంపడుతుంది.

పోలెండు సహకారంతో పదిన్నర కోటు రూపాయల ఖర్చుతో విశాఖపట్నంలో ఒక్క బొంకోశుద్ధి కర్మాగారం స్థాపించబడుతుంది.

ఆహారసమస్యను గురించి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించి, అభివృద్ధిచెందిన రష్యావంటి దేశమే కెనడా నుండి ధాన్యం దిగుమతి చేసుకొంటున్నప్పుడు పి. ఎల్. 480 క్రింద ధాన్యం దిగుమతి చేసుకొనటంలో భారత్ పంతయించవలసిందేమీ లేదని అన్నారు.

ఈ మహాసభలో రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలను కలిపి ఒకే ఆహారమండలంగా చేయాలని వచ్చిన సూచనను తిరస్కరించారు. పంటలు పండని యితర జిల్లాల విషయం కూడా దృష్టిలో పెట్టుకొనాలని శ్రీ సుబ్బారెడ్డి చెబుతూ, 8 అవున్సుల రేషనింగు ప్రవేశపెడితే రాష్ట్రంలో వున్న ధాన్యం సరిపోతుందనీ, యీ రేషనును 12 అవున్సులకు పెంచితే 2 లక్షల టన్నుల ధాన్యం తరుగు ఏర్పడవచ్చునని అన్నారు.

విజయనగరంజిల్లా ఏర్పాటు గురించి శ్రీ సుబ్బారెడ్డి ప్రస్తావించి, ప్రస్తుతం జిల్లాల పునర్విభజనవలన శాసనసభ ఎన్నికల నియోజకవర్గాలు దెబ్బతినగలవని ప్రస్తుతానికి యీ పునర్విభజన సమంజసం కాదని అన్నారు.

శాసన సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

# బట్వాడాచేసే ఉత్తరాలు పార్సెళ్లు

## నిబంధనలలో కొన్ని మార్పులు

న్యూఢిల్లీ, డిసెంబరు 22: కొత్త పంపర్పరంనుంచి అమలులోకి వచ్చే తీరులో తంతి తపాలాశాఖవారు ఉత్తరాలు, పార్సెళ్లు ముప్పగువాటి నిబంధనలలో కొన్ని మార్పులు చేశారు. వాటిని ముఖ్యమైన అన్ని తంతి తపాలా ఆఫీసులలోను ప్రముఖంగా ప్రదర్శించడం జరుగుతుంది.

# ఓడరేవులలో ఖాళీకాని సరుకు వేలంవేయటానికి ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, డిసెంబరు 22—భారత ప్రభుత్వం, దేశంలోని ప్రధాన పోడ రేవులలో ఖాళీ చేయబడకుండ పేరుకొనిపోయిన సరుకును వేలం వేయటకు నిర్ణయించింది. పోర్టరులతో లడ్డీ తొలగించటానికి ఈ నిర్ణయం తీసికొన్నారు. ఈ సమస్య గురించి కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ బొంబాయి పోర్టుట్రస్టు అధ్యక్షుడు ఎల్. ఎమ్. నాబర్ణితో చర్చలు జరిపారు.

ఒక్క బొంబాయి పోర్టులోనే 60 వేల బంగీలు ఖాళీ కాకుండా ఉండిపోయినవనీ వీటిలో కొన్ని ఏడేళ్ల బట్టీ పడివున్నవనీ, పోర్టు అధికారులు మంత్రికి తెలియచేశారు.

లడ్డీ తొలగించటానికి, ఖాళీ కాకుండా వున్న సరుకును వెంటనే వేలం వేయవలసినదని పోర్టు ట్రస్టు అధ్యక్షునికి శ్రీ రాజ బహదూర్ ఆదేశించారు. నిన్నటి సమావేశంతో పోర్టుట్రస్టు ట్రస్టీలు, వేలం వేసే విషయం ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ రాజ బహదూర్ బక్కరోజు బొంబాయిలో గడిపిన అనంతరం నేడు న్యూ ఢిల్లీకి తిరిగి వెళ్లారు.

# సౌందర్య సాధనతై రష్యన్ల పరిశోధన ప్రత్యేక పథకం

మాస్కో, డిసెంబర్ 22 : కమ్యూనిజం పాలనలోవున్న అందంగా ఉండటం స్త్రీల సొత్తు. సౌందర్యాన్ని లేబొరేటరీలో తయారుచేసే ఉద్దేశ్యాన్ని సోవియట్ యూనియన్ నేడు ప్రకటించింది.

స్త్రీలనింకా అందంగా చేయగలిగే మార్గాల అన్వేషణే నిమిత్తం ఒక పథకాన్ని సోవియట్ ప్రభుత్వం తలపెట్టింది. ఇందులో 300 మంది నిపుణులు సౌందర్యోపాసక మార్గాలపై నిరంతర కృషి చేయనున్నారు.

రష్యాలో 'లిప్‌స్టిక్'లాంటి కృత్రిమ అలంకారాలు నిరసింపబడినప్పటికీ, ఇటీవల ఈ అలంకార పదార్థాలకు గిరాకీ ఎక్కువగా ఉంది.

# వియత్నాంలో అమెరికా విమాన ప్రమాదాలు

## 94 మంది దుర్మరణం

సైగాన్, డిసెంబర్ 23: దక్షిణ వియత్నాంలో పీట్‌కాంగ్ గెరిల్లాల ఆదీనంలోని ప్రాంతంలో అమెరికన్లకు చెందిన రెండు విమానాలు కూలిపోయిన ఫలితంగా 94 మంది మరణించారని తెలుస్తున్నది. మృతులలో అమెరికన్లు, దక్షిణ వియత్నాం సైనికులు ఉన్నారు.

ఒక విమానంలో 81 మంది వియత్నాం సైనికులు, నలుగురు అమెరికన్లు, రెండు విమానంలో తొమ్మిదిమంది అమెరికన్ సైనికులు ఉన్నారు. మొదటి ప్రమాదం 11 వ, రెండవది 17 వ తేదీన జరిగాయి.

### అమెరికన్ల ఓటమి తథ్యమని హోచిమిన్ ప్రకటన

వియత్నాం పోరాటంలో అమెరికన్లు ఓటమి తథ్యమనీ, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలోనివారు మరింత దృఢంగా పోరాడాలనీ ఉత్తరవియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ విజ్ఞప్తి చేశారు. రష్యా, చైనా అదితర కమ్యూనిస్టు దేశాలన్నీ వియత్నాంకు సహాయం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పూర్తిగా విజయం చేకూరేవరకు వియత్నాం ప్రజలకు సహాయం చేయటానికి కమ్యూనిస్టు దేశాలు దృఢంగా సంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

### హనోయ్ విద్యుచ్ఛక్తి కేంద్రంపై తిరిగి విమానదాడి

హనోయ్‌కి విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే ప్రధాన కేంద్రంపై అమెరికన్ విమానాలు నేడు తిరిగి దాడిజరిపి తీవ్ర నష్టం కలిగించాయి.

# తిరుపతిలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె

తిరుపతి, డిసెంబర్ 22 : స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, పాలిటెక్నిక్ డిప్లమాలు పొందిన విద్యార్థులను, బి.ఇ. కోర్సులో నూతనవ సంవత్సరంలో చేర్చుకోనని కోరుతూ, నేడు సమ్మె చేశారు. రాష్ట్రంలోని ఇతర పాలిటెక్నిక్ సంస్థలలోకూడా ఇటువంటి సమ్మె జరిగినట్లు తెలుస్తోంది.

# ఎకరానికి టన్ను పండే మిశ్రమజాతి జొన్నలు

## అకాడమీ ఆఫ్ సైన్సెస్ సమావేశంలో డాక్టర్ స్వామినాథన్ ప్రసంగం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22—ప్రస్తుతం దేశంలో 430 లక్షల ఎకరాల్లో పండించే 90 లక్షల టన్నుల జొన్న పంటను, మరి పరిశోధనా సంస్థలు కనిపెట్టిన మిశ్రమ రకపు విత్తనాలను ఉపయోగించి, 90 లక్షల ఎకరాల్లోనే పండించేటట్లయితే మిగతా ఇక్కడ న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ వృక్ష శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఎమ్. ఎస్. స్వామినాథన్ తెలియజేశారు.

ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ సమావేశం సందర్భంగా ప్లాంట్ జెనెటిక్స్—ఆహారోత్పత్తి అనే అంశంపై జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసించారు.

విత్తనాల ఉత్పత్తి శాస్త్రం, భారతీయ వ్యవసాయ రంగంలో పంటరాలుబడిని పుట్టిస్తే ప్రోత్సాహ జనకమైన శక్తిని స్థాపించింది అని డాక్టర్ స్వామినాథన్ అన్నారు. గడచిన 4 సంవత్సరాల్లో రాలుబడి పాలయిక్కువ ఉండే మొక్క జొన్న, జొన్న, బజ్రా విత్తనాల రకాలను కనిపెట్టటం జరిగింది. తగినంతగా ఎరువులను వాడి, కావలసిన నీరును అందించగలిగితే ఈ కొత్త రకం విత్తనాలు ఉపయోగించటంవలన హెక్టారుకు 4 నుంచి 6 టన్నుల ధాన్యం దిగుబడి కాగలదని డాక్టర్ స్వామినాథన్ తెలిపారు. మన సేద్యపు భూములలో సగం రెండు పంటలను పండించవచ్చును. కాబట్టి హెక్టారుకు పది పన్నెండు టన్నుల ధాన్యం పండించటానికి వీలవుతుందని శ్రీ స్వామినాథన్ చెప్పారు. మధ్యశీతోష్ణ ప్రాంతాలలో అధికోత్పత్తి సాధించటానికి మన దేశంలో వున్నట్టుగా గల అనుకూల పరిస్థితులు లేవని శ్రీ స్వామినాథన్ అన్నారు. పేద రైతు కూడ మిశ్రమ రకం జొన్న విత్తనాలను ఉపయోగించి ఎకరానికి ఒక టన్ను గింజలు పండించగలడు. తగిన వీరు లభ్యమయి, ఉష్ణోగ్రత మరీ ప్రతికూలంగా వుండకుండా వుంటే, మన శాస్త్రజ్ఞులు కనిపెట్టిన ఈ రకం విత్తనాలతో అన్ని ఋతువులలోను పంట పండించటానికి వీలవుతుందని కూడ శ్రీ స్వామినాథన్ తెలియచేశారు.

ఇంకా వ్యవసాయకంగా మనం విజ్ఞాన శాస్త్రయుగం ప్రథమ దశలోనే ఉన్నాం.

ఈ నూతన ఉత్పత్తి సాధనాలు మానవునికి బ్రహ్మదేవునికున్న సృష్టి శక్తిని ప్రసాదించినై అని శ్రీ స్వామినాథన్ ఉద్ఘాటించారు.

బలవర్ధక గుణాలు ఎక్కువ వుండే విత్తనాలను అభివృద్ధి చేయటం కూడా ఆరంభం అయింది. అప్పుడే 14 శాతం ప్రోటీనులు వుండే గోధుమ రకాలను ఎన్నిక చేయటం జరిగింది. జొన్నలు ముఖ్యంగా తినే వారిలో పెలాగ్రా రోగం లక్షణాలు తరుచు కనపడటం చేత హైదరాబాద్‌లోని "న్యూట్రిషనల్ రిసర్చ్ లేబరేటరీ"లో ఆ వ్యాధికి కారణమైన "ల్యూసిన్" పదార్థం తక్కువగా వుండే జొన్న విత్తనాలను కనిపెట్టటం జరిగిందని డాక్టర్ స్వామినాథన్ తెలియచేశారు.

ఇటీవల ఎరువులకు వచ్చిన గిరాకీకి, ఈ కొత్త మిశ్రమ రకం విత్తనాలకు ఎరువుల వాడకం చాల ప్రయోజనకరంగా వుండటమే కారణం. వ్యవసాయ పద్ధతులు విస్తృతమైన కొద్దీ కొత్త రకం తెగుళ్లు వచ్చే ప్రమాదం వుంటంచేత విత్తనాల ఉత్పత్తి పరిశోధన విత్తనాలచేసి, ముందే అట్టి సమస్యలను పూహించి తత్ఫలితంగా పరిష్కారమార్గాలు కనుగొనటం అవసరం' అని శ్రీ స్వామినాథన్ హెచ్చరించారు.

అంతకు ముందు డాక్టర్ స్వామినాథన్ మొక్కల పెరుగుదలకు భారత భూమి దివ్యసీమ, మన దేశంకన్న ఎక్కువ భూభాగంగల, రష్యా, అమెరికాలలో కంటే ఎక్కువ రకాల మొక్కలను మన దేశంలో చూడవచ్చు అని చెప్పారు.

ఈ సందర్భంలో డాక్టర్ స్వామినాథన్ గ్రిగర్ మెండెల్ 100 సంవత్సరాల క్రితం కనిపెట్టిన పరిశోధనల శాలల డైరెక్టర్ జనరల్ శ్రీ సి. రాజస్వామి నాయుడు వ్యవసాయ శాస్త్ర విభాగం సేటిలైట్ మీటియరాలజీ అధిపతి డాక్టర్ ఎస్. ఎన్. స్వామినాథన్ తెలియజేశారు. బంగాళాఖాతం తేమ, అరేబియా సముద్రంలోను చెలరేగే వాయుగుండాలు, తత్ఫలితంగా యేర్పడే తుఫానులనుగురించి, మనకు విషయాలన్నీ ఈ సేటిలైట్ మీటియరాలజీ వలన తెలియగలవని శ్రీ రాజస్వామి చెప్పారు.

తుంబాలోని రాకెట్ ప్రయోగ కేంద్రం రాకెట్ మీటియరాలజీలో భారత దేశం చేస్తున్న కృషికి దర్పణం అని శ్రీ రాజస్వామి అన్నారు.

సెంట్రల్‌లోని విశ్వవిద్యాలయ గ్రంథాలయం, సైన్సు కాలేజీ, ప్లాంట్ పేథాలజీ ప్రత్యేక పటనం కేంద్రం డైరెక్టరు, ప్రొఫెసరు శ్రీ టి. ఎస్. వేంకటరమణ కూడా మాట్లాడారు.

—:o:—

### ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23—ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ఈ నెల 26 వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది.

ప్రజాశాంతి సంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు స్నాతకోపన్యాసం ఇస్తారు.

# ప్రవాసి శాస్త్రితో నాగవిద్రోహుల చర్చలు

## శాంతి సమయ సభ్యులు ఉండాలని నాగుల కోరిక

కరువల్లా, డిసెంబరు 22— నాగ ఎద్రోహులు జరిపే 12, 16 తారీఖులలో ప్రవాసి శ్రీ శాస్త్రితో చర్చల నిమిత్తం వెళ్ళేవారు తమతోపాటు శాంతి సంఘం సభ్యులు కూడా వుండాలని నాగరాలి అధ్యాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా చెప్పారు

### హెచ్చరిక

కడపజిల్లా పోలిపాటిపల్లె గ్రామంలో నా కక్షిదారుడైన ఎస్.ఖాజాహుసేన్‌కి చెందిన పేటపుంపు అగ్గి, — పెట్టెలకు ఎస్.ఖాజాహుసేన్ సొబుకు వారి బాధ్యత అయినది గనుక ముస్లింలా ప్రకారము ఆతని మూగి తమ్ముడు అబ్దుల్ రజాక్ భార్యా బిడ్డలకు హక్కులేదు. విక్రయం సంబంధమున్న చేసుకున్న చెల్లుబడవు. కె ఖాజాహుసేన్ ఎస్.ఎ. అదియప్ప సెట్టియార్ బి.ఎ.,బి.ఎల్, 87, నార్త్ అనమలై వ

1965 66
మదరాసు రేసులు
ఆదివారము 26 డిశంబర్ 1965
* ది స్టీవర్ట్స్ కప్
* ది ఎమ్. సి. టి. ఎమ్. చిలంబరం వెట్టార్ మెమోరియల్ గోల్డ్ కప్
* ది హిల్స్‌బ్రాండ్ మెమోరియల్ కప్

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేటు లిమిటెడ్
మదరాసు-17

మీ తోటమాలి పనిని తేలికగా చేయుటకు
TRW
హూపెస్ కొనండి
పక్కన & తెలివరి సాధన, కమ్మి చట్టనపి దొరకును
ట్రివేండ్రం రబ్బర్ వర్క్స్ లి.
పంబుముగం
త్రివేండ్రం-7
కేరళ ప్రజాస్వామ్య సంస్థ

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్సు:
మెసర్స్ మర్కంటైల్ డిస్ట్రిబ్యూటర్సు,
తెనాలి, (ఎస్) బ్రాంచి 65/49-B
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

భారత్‌కు రు. 3.33 కోట్ల బ్రిటిష్ ఋణం ఇవ్వడంపై యూనెం 20 వ తేదీ న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి. బ్రిటిష్ హైకమీషనర్ పట్టాన శ్రీ ఇ. ఏ. నిడ్జ్, భారత ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఎస్. కృష్ణమూర్తి ఇవ్వడంపై సంతకాలుచేస్తున్న దృశ్యం.

# వియత్నాం యుద్ధానికై అమెరికాలో సైన్య సమీకరణ

## ఉభయ వియత్నాం ఏకీకరణకై పోరాడి తీరుతామని హోచిమిన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 24 : ఆత్మరక్షణ నెపాన ఏకలోకాన్నిఅల్లకల్లం చేసి ఇతరత్రా యుద్ధ రంగంలో పనికి రాని పనిచేసిన ఇరవై లక్షలమందితోబాటుసంతనివియత్నాం యుద్ధం దుష్ఫలితాలు అక్కడ సైనిక బలగాన్ని పటిష్టం చేసి నిమిత్తము పిలిపించాలని అమెరికా ఇప్పుడు యోచిస్తున్నది.

సైనిక శాఖలకు ఎన్నికలుచేసి అధికారులు ఈ విషయాన్ని రక్షణశాఖతో సంప్రదిస్తున్నారట.

ఇది ఇలా ఉండగా ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ వియత్నాంను ఏకం చేసేటందుకు నిశ్చయంతో పోరాడనని ఉత్తర వియత్నాంకు విజ్ఞప్తి చేశారు.

ఉత్తర వియత్నాంకు ఆర్థిక సాంకేతిక సహాయం చేసేటందుకు రష్యా ఒప్పందంపై సంతకాలు చేసినట్లు టాస్ ప్రకటించింది.

### పోప్ పాల్ విజ్ఞప్తి

గురువారమునాడు తిరిగి మరోసారి వియత్నాంలో శాంతికై పోప్‌పాల్ విజ్ఞప్తిచేశారు.

## అంధ బాలుని పాటన్ టాంకు

న్యూఢిల్లీ, డిసెంబరు 23: పుట్టుగుడ్డియైన చందీలాల్ అనే 17 సంవత్సరాల యువకుడు తా నొక సబ్‌మెరైన్ టాంకును తయారు చేశానని నిర్వచిస్తున్నాడు.

25 కిలోగ్రాముల అక్కతో చేతితో అతడు తయారుచేసిన బొమ్మ టాంకును కేంద్ర రేడియో, సమాచార మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడు గుడ్డివారి శిక్షణ కేంద్రంలో ప్రసంగించబోవునికి వెళ్ళినప్పుడు చూశారు.

ఆలిపి ఆకుపచ్చరంగులో పున్న యీ బొమ్మ అచ్చం మరుతుపాకులు మొదలయినవున్న టాంకు లాగానే కనబడుతోంది.

# చెక్‌పోస్టులనిర్వహణకు డిప్యూటీ కలెక్టర్లు

## ప్రభుత్వ యోచన: ధాన్యం దొంగ రవాణా నిల్పేయత్నం

కర్నూలు, డిసెంబరు 23 : మూడు పంటల సమర్పణ చేశారు.

పంచుమార్గ్ సహకారాంతరాష్ట్రంలో దాదాపు అన్ని గ్రామాలకు మంచినీటి పథకాల పథకాలు ఏర్పడగలవనీ, రు. 25 కోట్లు ఖర్చుతగల దాదాపు వెయ్యి రక్షిత మంచినీటి పథకాల పథకాలను పంజూరు చేయటం జరిగిందని పంచాయతీరాజ్య శాఖమంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నిన్న ఇక్కడ చెప్పారు.

డా. లక్ష్మీనరసయ్య పుట్టారు సుబ్బారెడ్డి నగర్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

సుబ్బారెడ్డి నగరి జిల్లా పరిషత్తు సిబ్బందికోసం నిర్మిస్తున్నరెండవనాడు. ఇందులో 94 ఇళ్ళు ఉంటాయి. ఇంతవరకూ 48 ఇళ్ళను మాత్రమే నిర్మించటం జరిగింది. ఇందుకు సుమారు రు. $\frac{1}{2}$ లక్షలు ఖర్చు అయింది. భాస్కరరెడ్డి నగరిలోని 42 ఇళ్ళ నిర్మించటం, పరిషత్తు ఉద్యోగులకు అద్దెకు ఇవ్వటం జరిగింది.

శ్రీ విజయభాస్కరరెడ్డి మంత్రితో స్వగతం చెబుతూ, ప్రభుత్వం సెప్ రేటును 18 పైసల నుంచి 30 పైసలకు పెంచాలనీ, ఈ పెంపకం వల్ల పంచాయతీరాజ్య వ్యవస్థలు సుస్థిరపడేందుకు తగిన నిధులు సమకూరగలవనీ విజ్ఞప్తి చేశారు.

మంత్రి తమ ప్రసంగంలో రాష్ట్రపు ఆహార పరిస్థితిని ప్రస్తావించి, నెల్లూరు జిల్లాలోని చెక్‌పోస్టుల నిర్వహణకై డిప్యూటీ కలెక్టర్లను నియమించే విషయం రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని తెల్పారు. దొంగతనంగా జరిగే ఆహారధాన్యాల రవాణాను కట్టుదిట్టంగా అరికట్టేందుకు, ప్రస్తుతంగా ఉంచబడిందని సరిహద్దు జిల్లాలోని గ్రామ పంచాయతీలను అదేశించటం జరుగుతుందనీ, ఆహార ధాన్యాలు దొంగతనంగా రవాణా చేసే వారిలోనుకట్టుకునే గ్రామపంచాయతీలను బహుమతులు ఇచ్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ కూడా మంత్రి చెప్పారు.

జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీధరాచారి నాయుడు, అంతరాయమునకు మంత్రిని కలుసుకుని హరిసింగ్ కానీలను, ప్రత్యేకించి స్వాధీనాయ వర్గాలవారి వాడలను కర్నూలు పురపాలక సంఘం పెరుగుచున్న ఇబ్బందులను వివరించాలి. ఈ వాడలు లోయ, మంచినీరు, వగైరా సదుపాయాలు కల్పించటంద్వారా పురపాలక సంఘం విపరీతంగా సమస్యలు పరిష్కారం చేస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

సరిపత్తు అధ్యక్షుడు శ్రీ విజయ భాస్కరరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో అధ్యర్థించి పన్నులకి, పురపాలక సంఘం భాస్కరరెడ్డి నగర్‌కు మరుగుదొడ్ల శుభ్రపరచే సదుపాయాలు కల్పించవలసి వస్తుందని చెప్పారు.

ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి

జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి చిత్రపటాన్ని డా. లక్ష్మీనరసారెడ్డి ఆవిష్కరించారు.

(వ్య. వి.)

—:o:—

## పాక్ నిర్బంధించిన భారతీయులు

### వెయ్యిమంది స్వదేశానికి రాక

బొంబాయి, డిసెంబర్ 23 : భారత్—పాకిస్తాన్ సంఘర్షణ సందర్భంగా పశ్చిమ పాకిస్తాన్‌లో నిర్బంధించబడిన భారతీయులలో వెయ్యిమందితో కూడిన రెండవబృందం నేటి ఉదయం బ్రిటిష్ నౌక "ఎస్. ఎస. సాంటియా"లో కరాచీనుంచి ఇక్కడకు వచ్చారు. వీరిలో సుమారు వంద స్త్రీలు, పిల్లలే. చాలమంది బొంబాయి, గుజరాత్‌లకు చెందిన సిఖీలు, కచ్ ప్రజలు. ఫిరోజ్‌పూర్ జిల్లాలోని ఫజిల్కా రంగంలో పోరాటం ఆరంభమైనప్పటినుంచి జాడ తెలియని 61 మంది పంజాబీలుకూడా నీరిలో ఉన్నారు.

# పర్యమాన ఆర్థిక వ్యవస్థలో విదేశీ సహాయం అవశ్యం

## ఆంధ్ర వాణిజ్య మండలిలో డాక్టర్ ఎ. కృష్ణస్వామి వివరణ

మద్రాసు, డిసెంబరు23—ఆత్మ ప్రత్యయం లేదా ఆత్మ నిశ్చయం అనబడెడ్డప్పటికీ, దానిని సాధించుటలో గల సాధకబాధకాలను గుర్తించటం అవసరమనీ, పర్యవసాన ఆర్థిక వ్యవస్థలో నిరోధి మూలకం అవసరం తప్పదని డాక్టర్ ఏ. కృష్ణస్వామి చెప్పారు.

మొన్న సాయంత్రం ఆంధ్ర వాణిజ్యమండలి లో "ఆత్మ ప్రత్యయం—రాజకీయ, ఆర్థిక సాధకబాధకాలు" గూర్చి మాట్లాడుతూ డాక్టర్ కృష్ణస్వామి ఇంకా ఇలా అన్నారు: ఇటీవల ఆత్మనిశ్చయం గూర్చి ఎక్కువగా చర్చ జరుగుతోంది. స్వయం శక్తిపై ఆధారపడటం అవసరంపై ఎవరికీ భిన్నాభిప్రాయంలేదు. పాకిస్తాన్ దాడి సమయంలోనే ఈ అలోచన రాలేదు. నాలుగైదు సంవత్సరాలుగా దాన్ని, ప్రణాళికల దేశంలో ఈ చర్చ జరుగుతూనే వుంది. స్వయం సమృద్ధిసాధన అనేది క్రమముగా అంటుకోవాలే, పెరుగుదలయ్యే అవసరం వేయాలనీ, యుద్ధసమయం చేస్తున్న దేశాలవారు సంతోషాన్ని పొందారు. ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆత్మ ప్రత్యయం గూర్చి హెచ్చరించటం మంచిదిగా వుంది. అయితే ఆత్మనిశ్చయమనేది తమకో నలుగు చర్యలు సమిష్టి, వ్యక్తిగతం ఎలా వుండాలి అనే వారిని పరిశీలించవలసి వుంది. ఆత్మ నిశ్చయమనేదాన్ని అర్థాలను గూర్చి చెప్ప నక్కరలేదు. సమం తమకుండేదాన్ని మరో అంశం ప్రతిశిల్ప తెలుగు చూస్తే అధికం కనిపిస్తాయి. ప్రతిశిల్ప నిదేశ సమాయం ఇజ్రాయిల్‌లో 154, యుగోస్లావియాలో 48, కొరియా 32, సిరియా 9, భారతదేశం 3.6 దాల్చుగా వుంటున్నది. నిదేశ సూచనలు తమ ఉద్దేశంతో చూడకూడదు. వెయ్యి బడిలో నిదేశ సూచనం 20 శాతం పెరుగుతే 25 శాతంవుంది. పి. యుల్. 480 సూచనం గా సంవత్సరాలకి 580 కోట్ల వుంటున్నది. స్వ అయిదు సంవత్సరాల మీద 400 కోట్ల భవిష్యత్తుది. దేశం స్వయంపోషకత్వం గానాలంటే ఆర్థిక సిద్ధాంతాలు, ప్రణాళికా పద్ధతులు మారాలి. నిదేశ సూచనలన్నీ సమాన మంటే అక్షరాలకై వ్యయం తగ్గించుటలో వుంటుంది. అక్షరాలకై వ్యయం పెరుగుతే అయితే ఆదాయంకై ఖర్చు తగ్గుతుంది. ఆదాయానికి ఖర్చు పెరుగుతే అయితే పెరుగుతూ వ్యయం తగ్గుతుంది.

ఇవ దిగుమతులు ప్రత్యామ్నాయాలు విషయం. పర్యమాన ఆర్థిక వ్యవస్థలో దిగుమతులు కొన్నిటిపైన కంట్రోళ్ళు తప్పవు. ఈ సందర్భములో విభాగ దృక్పథం పుండాలి ఉదాహరణకు సిమెంటు, కాగితం పరిశ్రమలు పుర్వాలు. ఇవి ప్రధానమైన పరిశ్రమలే. ప్రధానమైన పరిశ్రమల నిర్వహణకు అవసరమైన దిగుమతులు అవసరం పుండాలి. నిర్వహణానంతర దిగుమతులు, కంట్రోళ్ళ ఉపసంహరణలు గూర్చి వాణిజ్యమండలులు చర్చించాలి. ఈ పరిస్థితినుండి బయటపడే మార్గాలు అన్ని పక్షాలవారు పరిశీలించవలసిన సమయం వచ్చింది.

అహార సమస్య విషయంలో సమగ్రమైన పద్ధతి, రవాణా స్వేచ్ఛ పుండాలి. సేకరణ స్థాయిలోనే యకరా ప్రాధాన్యతగా పుండాలి. సమస్యలు ధాన్యాలను మార్కెట్‌కు తీసుకువచ్చేటట్లు చూడాలి. అప్పుడుగాని ఆత్మ ప్రత్యయం లేదా ఆత్మనిశ్చయం సాధ్యంకాదు. ఇందుకు సమంగా బిల్లు పరిపాలనా పూర్వులు జరగవలసి వుంది."

ప్రారంభంలో మండలి అధ్యక్షులు శ్రీ పి. బ్రహ్మయ్య స్వాగతం చెప్పి పత్రికా సమస్యలకు సరియగు చేశారు.

—:o:—

## ఆంధ్రప్రదేశ్ అయిదవ స్కౌట్లు, గైడ్ల శిబిరం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23 : ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన భారత స్కౌట్లు, గైడ్లు, అయిదవ మహాసభ, శిక్షణ శిబిరం, జనవరి 6 నుంచి 12వ తేదీ దాకా, కొత్తగూడెం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి శిబిరం అనువు ప్రాంతంలో నిర్వహింపబడుతుంది.

ఈ ప్రాంతం భద్రాచలం రోడ్డు రైలు స్టేషన్‌కు పైభాగాన చూడాలంలో ఉన్నది.

ఈ కార్యక్రమం 'బారీ' పద్ధతిలో జరుగుతుంది. సుమారు 1800 మంది స్కౌట్లు, గైడ్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

పిల్లలు జట్టు జనవరి 11వ తేదీ జరుగుతుంది. రాష్ట్ర గవర్నరు శ్రీ పట్టం తాను పిల్లల పిల్లలు జట్టుకు అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి పద్మజా నాయుడు బహుమతి ప్రదానం చేస్తారు.

# శ్రీ సంజీవయ్య ఆంధ్ర పర్యటన

## జనవరి 4 13 ల మధ్య

### కార్మిక మంత్రి కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23 : కేంద్ర కార్మిక, ఉపాధిశాఖల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పదిరోజులు ఆంధ్ర పర్యటన నిమిత్తం ఢిల్లీనుంచి జనవరి 4వ తేదీన విజయవాడకు రానున్నారు. 5వ తేదీ ఉదయం వీరు, పుచిలిపట్నం వెళ్ళి, ఆ రాత్రికి తిరిగి విజయవాడ చేరుకుంటారు. మర్నాడు తెనాలి, గుంటూరులను సందర్శించి, 7వ తేదీ రాత్రికి విజయవాడకు వస్తారు. మర్నాటి ఉదయం ఏలూరు వెళ్ళి అక్కడినుంచి 9వ తేదీన రాజమహేంద్రవరం, పిఠాపురము మీదుగా, కాకినాడ వెడతారు. 10 వ తేదీ ఉదయం యలమంచిలికి వెళ్ళి, అక్కడినుంచి అనకాపల్లిమీదుగా, విశాఖపట్నం చేరుతారు. విశాఖలో ఒకరోజు గడిపి, సింహాచలం, వెళ్ళి మర్లగుండ్రా, శ్రీకాకుళంకి బయలుదేరి వెడతారు. తిరిగి 12 రాత్రికి విశాఖ వస్తారు. 13 ఉదయం విమానంలో మద్రాసుకు బయలు దేరి వెడతారు. కొన్ని గంటలు మద్రాసులో ఆగి, విమానంలో హైదరాబాద్ చేరుకుంటారు.

16వ తేదీ ఉదయం, న్యూఢిల్లీ చేరుకుంటారు.

శ్రీ సంజీవయ్య హైదరాబాద్‌లో, "లేక్‌వ్యూ" అతిథి భవనంలో బసచేస్తారు.

—:c:—

## బెన్డిక్టోవ్‌తో ఝూ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 23 : తాష్కెంటులో భారత ప్రధాని శ్రీ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌ల మధ్య జరుగనున్న సమావేశం గురించి నేడు విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝూ, సోవియట్ రాయబారి శ్రీ బెన్‌డిక్టోవ్‌తో చర్చించినట్లు తెలుస్తున్నది.

## చైనా ప్రమాదం : శాస్త్రి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ఎట్టి సవాలునైనా ఎదుర్కొనే సంసిద్ధత వున్నది" అని వారు చెప్పారు.

ఈ పరిస్థితులలో విద్యార్థి దశ పూర్తిచేసుకున్న యువతీరులపై అతి ముఖ్యమైన బాధ్యత పడుతున్నదనీ, అందుకు తగినట్లు వారు సమకూరుకుంటారని తాము ఆశిస్తున్నామని ప్రధాని చెప్పారు.

తమ స్వాతంత్ర్యానికి ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ గవర్నరు డా. కరణ్‌సింగ్ "పైనా పాకిస్తాన్ పాలకులు ఏలా లక్ష్యద్రోహపట్టి దురాక్రమణ యత్నాన్ని అనుసరిస్తున్నప్పటికీ సమయం ఈ రెండు దేశాల ప్రజలపట్ల ద్వేషాన్ని పెంపొందించుకోరాదని సెలవిచ్చారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : "ప్రపంచంలోని అన్ని ఇతర దేశాలలోని ప్రజలకు మల్లే, ఈ దేశాల ప్రజలుకూడా—వారి నియంత పాలకుల మాట వినాలన్నా—శాంతి ప్రియులే అయ్యుండాలి".

కొన్ని నిదేశాలలో మనం ఎదుర్కొనే ఉద్రిక్తతలు పరిస్థితులు ఎలావున్నా దేశంలో సమైక్యత అనేది ముఖ్యం. దానికి సదా విద్యార్థులు లక్ష్యంలో పెట్టుకోవాలి అని శ్రీ కరణ్ సింగ్ ఉద్ఘాటించారు.

దేశం చరిత్రలో అతి క్లిష్టమైన సమయపు యువత తరుగుతున్నది. ఈ దశలో దేశంలోని యువకులైన జాతీయతను చైతన్యవంతంగా పూపొందించాలి అని ఆయన అన్నారు. నరు ఒక సమ్రాట్‌కి కూడా ఆయన ఈ సందర్భంలో పోలికనిచ్చారు.

ప్రధాని శ్రీ శాస్త్రి ఈ సిద్ధాంతానికి ఆదర్శ అనగా వర్తించారు. ప్రశాంత మానసి లాంటివారు ఒకరిగా వ్యక్తిత్వాలు, పట్టిన పెంగాలో నున్నారు శ్రీమతి సర్వజ్ఞానాయుడు, ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్, శ్రీ అతుల్య ఘోష్ మున్నగువారు హాజరైనారు.

261మంది విద్యార్థులు వేర్వేరు 'ఎవార్డు' లు పొందారు. రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి తమ సందేశాలను పంపారు.

మూడీస్ లీ కి
వారండి
మంచి టీ తెలిసినవారు
మూడీస్ నే
ఎన్నుకుంటారు
★
సరకు పున్నంతవరకు ఉచితం
ప్రతి 500 గ్రా. పొట్లముతో
ఒక స్టెయిన్ లెస్ స్టీల్ చెంచా
హైదరాబాద్, సికింద్రాబాద్
విజయవాడలలో మాత్రమే







క్రిష్టమస్ మహాపండుగ సమయమున మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు
మీ పంటలను అత్యధికం చేయుటకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన
"జెటార్" (హిందుస్తాన్, 35 H. P. డీజిల్ ట్రాక్టర్లనే కొనండి ఈ ట్రాక్టర్లు బరువు తక్కువలో దమ్ము చేయుటకు అమర్చబడినది. రెడీస్టాకునుండి డెలివరీ యివ్వబడును. ధర: రు. 12,400 (పన్నులు, డెలివరీ చార్జీలు అదనం).
"జెటార్" హిందుస్తాన్ 50 H. P. డీజిల్ ట్రాక్టర్లు: అధికబరువు లాగుటలో ప్రసిద్ధిగాంచినది. రెడీ స్టాకునుండి లభించును ధర రు. 17,650 (పన్నులు, డెలివరీ చార్జీలు అదనం)
"ఆల్విన్స్" రిఫ్రిజిరేటర్సు రెడీ స్టాకునుండి లభించును.
" ఫ్రీజ్ కొల్డ్ 6.25 cft ధర: రు. 1,500/-
" రిఫ్రిజిరేటర్ 4.4 cft ధర: రు. 1,090/-
" " 9 cft ధర: రు. 1,850/-
పన్నులు అదనం.
"రాయల్ ఎన్‌ఫీల్డు" ఫెంటాబిలన్ 1.75 H. P. స్కూటర్లు రెడీ స్టాకునుండి లభించును.
"యకేర్" ఏయిర్ కండిషనర్సు 1 టన్ను & 1½ టన్ను కెపాసిటీలలో రెడ స్టాకునుండి లభించును
"యకూలర్" వాటరు కూలర్సుకూడా లభించును.
పేరు వార్బల మాపట్ల దొరుకును. నమ్మకం మా ప్రత్యేకత.
డిస్ట్రిబ్యూటర్స్:
పద్మజా కమ్యుర్షియల్ కార్పొరేషన్
H O రాజగోపాలచారి వీధి — విజయవాడ-2.
ట్రాక్టర్స్ TRACTORS *** ఫోను: 498
బ్రాంచి గుంటూరు, నెల్లూరు, కాకినాడ.
NVKR'S

మా ఖాతాదార్లకు, డీలర్లకు క్రిష్టమస్ శుభాకాంక్షలు
సర్వవిధముల ఉపయోగపడు స్టీలు ఫర్నిచరు అనేక సంవత్సరముల అనుభవముగల పనివారలచే తయారు చేయించు ఏకైక సంస్థ.
సూపర్ స్టీలు ఫర్నిచర్ వర్క్సు
శ్రీ లక్ష్మీటాకీస్ ఎదుట — విజయవాడ-2
నూతన స్టాకిస్టు
1. కర్నూలు: శ్రీ రామా టింబర్ సూర్లు & కంపెనీ, 18/40 రసూల్ బజార్ కర్నూలు
స్టాకిస్టులు
2. ఏలూరు: సర్వోదయ ఏజన్సీస్
3. గుంటూరు: బుల్లా ఏజన్సీస్
4. నెల్లూరు: రావుఅండ్ గుప్తా
5. తిరుపతి: రామా అండ్ కో
6. కొత్తగూడెం: తిరుమల కాఫీ అండ్ జనరల్ స్టోర్సు
7. జంగారెడ్డిగూడెం: వెంకటేశ్వర కిమ్మర్షియల్ స్టోర్సు
PRAKASH

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad, Phone: Vijayawada 2667 & 2660.